నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి
సోమవారం 18 ఆగష్టు 2025 పేజీలు 8



# అర్ధరాత్రి అయినా యూరియా ఇవ్వాల్సిందే.....

- మక్తల్ మండలానికి కన్నా నర్వకు అధికంగా యూరియా సరఫరా చేసాం.....
- రైతులను ఇబ్బందులు పెడితే ఊరుకునేది లేదు.....
- తెలంగాణ మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి...



**నర్వ మేజర్ న్యూస్:** వివిధ గ్రామాల నుండి యూరియా కోసం ప్రాథమిక సహకార కేంద్రానికి వచ్చిన ప్రతి రైతుకు అర్ధరాత్రి అయినా సరే యూరియాను ఇవ్వవలసిందేనని క్రీడలు,యువజన సర్వీసుల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి సహకార సంఘం సిబ్బందిని ఆదేశించారు.ఆదివారం నర్వ మండల కేంద్రంలోని సహకార సంఘానికి యూరియా కోసం సొసైటీ ముందు గుమ్మిగుడి బాలు తీరిన రైతులను గమనించిన మంత్రి యూరియా పంపిణీ పరిశీలించారు. మక్తల్ నియోజకవర్గంలో ఏడు మండలాల కంటే నర్వ మండలానికి 20% యూరియాను అధికంగా కేటాయించడం జరిగిందని,యూరియాను స్టాక్ ఉంచుకొని రైతులకు పంపిణీ విషయంలో రైతులను ఎందుకు ఇబ్బందులకు గురి చేస్తున్నారని సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు.యూరియా పంపిణీ చేసిన స్టాక్ రిజిస్టర్ ను,నిలువ ఉన్న యూరియాను పరిశీలించారు. యూరియా పంపిణీ విషయంలో సిబ్బంది ఇబ్బందులు పెడుతున్నారని రైతులు మంత్రి దృష్టికి తీసుకురావడం జరిగింది. యూరియా స్టాక్ ఉన్న,సరిపడా స్టాఫ్ ఉన్న పంపిణీ విషయంలో ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారని సిబ్బందిని నిలదీశారు.సిబ్బందికి శివ వర్ధన్ రెడ్డికి సంబంధించిన లంకాల గ్రామానికి చెందిన అనుగొండ శ్రీనివాస్ రెడ్డి కి సంబంధించిన ఎలాంటి డీటెయిల్స్ ఆన్లైన్ లో నమోదుచేయకుండా,ఓటిపి తీసుకోకుండా 20 సంచుల యూరియాను ఇవ్వడంతో రైతులు సిబ్బందిని నిలదీశారు.ఉదయం నుంచి కూర్చున్న మాకు ఇవ్వకుండా ఎలాంటి పుస్తకాలు ఆధార్ కార్డు లేకుండా యూరియా ఎలా ఇచ్చారని సిబ్బందిని నిలదీశారు.ఈ విషయాన్ని రైతులు మంత్రి దృష్టికి తీసుకురాగా మంత్రి సిబ్బందిని బయటకు పిలిపించి లైన్లో ఉన్న వారికి కాకుండా ఆ ఆయనకు యూరియా ఎందుకు ఇచ్చారని,బంధువులకు చుట్టాలకు యూరియా ఇవ్వడమేంటని ప్రశ్నించారు. అలాంటి పొరపాట్లను జరగకుండా చూసి లైన్లో నిల్చున్న ప్రతి రైతుకు యూరియాను అందించే వరకు ఎవరు కూడా ఇళ్లకు వెళ్ళవద్దని సిబ్బందిని ఆదేశించారు.ఈ విషయంలో సీఈవో ఉదయ్ కుమార్ వద్ద మంత్రి ఫోన్లో మాట్లాడుతూ ఇంతమంది రైతులు సొసైటీ వద్ద యూరియా కోసం నిలబడి ఇబ్బందులు పడుతూ గంధర్ల గోళం జరుగుతున్న కార్యాలయానికి రాకపోవడం ఏంటని ప్రశ్నించారు. ఉదయ్ కుమార్ జనరల్ హాలిడే కావడంతో రాలేదని మంత్రికి చెప్పడంతో ఆగ్రహించిన మంత్రి అందరూ కలెక్టర్లు,అధికారులు,ఎమ్మెల్యేలు,మంత్రులు ముఖ్యమంత్రి సైతం వర్షాలకు లెక్కచేయకుండా ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు చేస్తుంటే మీకు మాత్రం హాలిడే నా అని సీఈఓ ఉదయ్ కుమార్ ను నిలదీశారు. ఏది ఏమైనా లైన్లో నిల్చున్న ప్రతి ఒక్కరికి బిరియాని అందించిన తర్వాతే సిబ్బంది వెళ్లిపోవాలని ఆదేశించారు. వచ్చిన రైతులకు యూరియాను పంపిణి చేసేంత వరకు సహకార సంఘం వద్దనే ఉండి పంపిణీ చేయించాలని కాంగ్రెస్ పార్టీ నర్వ మండల అధ్యక్షుడు చెన్నయ్య సాగర్ కి చెప్పి మంత్రి వెళ్ళిపోయారు.

# బంజరుల సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక తీజ్ ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ



**లింగాల మేజర్ న్యూస్:** బంజరుల సంస్కృతి సాంప్రదాయాల కు ప్రతీక తీజ్ పండగని అని అచ్చంపేట శాసనసభ్యులు డాక్టర్ వంశీకృష్ణ అన్నారు. ఆదివారం రాత్రి లింగాలలో తీజ్ నిమజ్జన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణకు బంజారాల సంస్కృతి సాంప్రదాయాల ప్రకారంగా స్వాగతం పలికారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలం మారుతున్న లంబాడీలు మాత్రం తమ సంస్కృతిని సాంప్రదాయాన్ని కాపాడుకుంటూ వస్తున్నారని అన్నారు. ఆధునిక ప్రపంచంలోను తమ సాంప్రదాయాలను కాపాడుకుంటూ ప్రత్యేక ఉత్సవాలను వైభవంగా జరుపుకుంటూ భవిష్యత్తరాలకు మార్గదర్శకులుగా నిలవడం హర్షనియమన్నారు. అవివాహిత ఆడపిల్లలు ఆధ్వర్యంలో నిర్వహించుకొనే తీజ్ ఉత్సవాలు పచ్చదనానికి సంకేతమని అన్నారు. వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండాలని ఊరంతా బాగుండాలని మంచి మొగుడు రావాలని కోరుకుంటూ ఈ వేడుకలు జరుపుకోవడం ఆనాదిక వస్తున్న సాంప్రదాయమని అన్నారు. బంజారుల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పెద్దపీట వేస్తున్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో బంజారా నాయకులు, గిరిజన ఉద్యోగ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# భూ నిర్వాసితులకు తగిన నష్టపరిహారం ఇవ్వాలని రైతుల వినతి రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరిని కలిసిన రైతులు



**ఊట్కూర్ మేజర్ న్యూస్ :** కొడంగల్ – నారాయణపేట ఎత్తిపోతల పథకం కింద భూములు కోల్పోతున్న ఊట్కూర్ మండల రైతులు తగిన నష్టపరిహారం కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు రైతులు ఆదివారం రాష్ట్ర పశుసంవర్ధక డైరీ డెవలప్మెంట్ క్రీడలు యువజన సర్వీసులు మరియు మత్స్య శాఖ మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరిని కలసి వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ సూర్యప్రకాశ్ రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు యజ్ఞేశ్వర్ రెడ్డి, మొట్కూర్ బాల్ రెడ్డి, శెట్టి రమేష్, ఎం. భాస్కర్ రెడ్డి, ఎం. రాములు, ఎం. మోహన్ రెడ్డి, ఎం. సురేష్ తదితరులు రైతులతో కలిసి పాల్గొన్నారు. రైతులు మాట్లాడుతూ “ప్రభుత్వం ప్రకటించిన ఎకరాకు 14 లక్షల పరిహారం తగదు. కనీసం 30 లక్షలు ఎకరాకు ఇవ్వాలి. అలాగే భూములు కోల్పోయిన ప్రతి కుటుంబానికి ఒక ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలి” అని డిమాండ్ చేశారు. రైతుల సమస్యలను మంత్రి వాకిటి శ్రీహరి శ్రద్ధగా విని, “ఈ విషయాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తాను” అని హామీ ఇచ్చారు.

# బొడ్రాయి ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి వాకిటి శ్రీహరి మాజీ ఎమ్మెల్యే చిట్టెం





**మక్తల్ మేజర్ న్యూస్ :** మండల పరిదిలోని పంచదేవ్ పహాడ్ గ్రామంలో ఆదివారము నూతన బొడ్రాయి ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమానికి మంత్రి వాకిటి శ్రీహరి మాజీ శాసనసభ్యులు చిట్టెం రాంమోహన్ రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు వారికి నిర్వాహకులు శలువలతో పూలమాలతో సన్మానించి తీర్థ ప్రసాదలను అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గణేష్ కుమార్,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పి నరసింహ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు గడ్డంపల్లి హనుమంతు,ఆ గ్రామ మాజీ సర్పంచులు ఆంజనేయులు గౌడ్, లింగప్ప మాజీ ఎంపిటిసి రాము బిఆర్ఎస్ పార్టీ నాయకులు చిన్న హనుమంతు జుట్ల శంకర్ నరసింహారెడ్డి పాట నర్సింలు గ్రామస్తులు ఆంజనేయులు బాలప్ప కురువ సాయిబు అన్న బాలరాజు సాయిబన్న హనుమంతు, కాంగ్రెస్ పార్టీ నాయకులు జగదీష్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# టెండర్ల పేరుతో మత్స్య కారులకు మళ్లీ అన్యాయమే – మెట్టుకాడి ప్రభాకర్



**మహబూబ్ నగర్,మేజర్ న్యూస్:** టెండర్ల పేరుతో మత్స్యకారులకు మరోసారి అన్యాయమే జరుగుతుందనీ, సొసైటీ అకౌంట్లో నగదు జమ చేయాలని తెలంగాణ ముదిరాజ్ మహాసభ మహబూబ్నగర్ జిల్లా అధ్యక్షులు మెట్టుకాడి ప్రభాకర్ ముదిరాజ్ డిమాండ్ చేసారు. ఈ మేరకు ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఉచిత చేప, రొయ్య పిల్లల పంపిణీ కోసం మత్స్య శాఖ ఫెడరేషన్ ద్వారా ఈ ఏడాది రూ. 122 కోట్ల బడ్జెట్ను రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించడాన్ని స్వాగతిస్తున్నామని పేర్కొన్నారు. అయితే ఉచిత చేప, రొయ్య పిల్లలను టెండర్లు ద్వారా పంపిణీ కాకుండా ప్రతి సొసైటీ అకౌంట్లలో నగదు జమ చేయాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వ విధానాల మాదిరిగానే టెండర్లను పిలిచి కాంట్రాక్టర్లకు ఇస్తే అవినీతికి అవకాశం ఉంటుందని, ఇప్పుడు మరో మార్గంలో దళారీ వ్యవస్థను తీసుకొస్తున్నారనీ, ఇది దొంగకు తాళం చేతులు ఇచ్చే విధంగా ఉందని విమర్శించారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో మత్స్య సొసైటీలకు జరిగిన పంపిణీలో కేవలం 30 శాతం మాత్రమే క్రింది స్థాయిలో గ్రౌండ్ అయిందనీ, 70 శాతం అవినీతి జరిగిందని, ఆ విధానాన్ని విమర్శిస్తూనే పాత ఒరవడిలో కొనసాగటం కాంగ్రెస్ ప్రభుత్వం మానుకోవాలని హితవు పలికారు. మత్స్యకారులు నేరుగా వృత్తిలో ఉపాధి పొందేందుకు, నేరుగా సొసైటీ ఖాతాలో నగదు జమ చేయడం వల్ల 100 శాతం మత్స్య సొసైటీలు లబ్ది పొందుతాయని తెలిపారు. కేటాయించిన పూర్తి బడ్జెట్ ను ప్రతీ మత్స్య సొసైటీ పరిధిలో ఉన్న జలవనరులకు సరిపడేంత చేప, రొయ్య పిల్లలకు అయ్యే ఖర్చును మత్స్యకారుల సొసైటీల అకౌంట్లలో నగదు జమ చేయాలని డిమాండ్ చేశారు.

## ముఖ్యమంత్రిని కలిసిన ముదిరాజ్ సంఘం నాయకులు..



**కోస్గి మేజర్ న్యూస్:** కొడంగల్ తాలూకా ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని ముదిరాజ్ సంఘం నాయకులు ముఖ్యమంత్రి నివాసంలో ఆదివారము నాడు కలవడం జరిగిందని ముదిరాజ్ నాయకులు తెలిపారు.ఈసందర్భంగా వారు ముఖ్యమంత్రి కి ఇచ్చిన వినతిపత్రం లో ముదిరాజ్ కులస్తులను బిసి డి గ్రూప్ నుండి బీసీ ఏ గ్రూపు లోకి మార్చాలని,అదేవిధంగా కోస్గి కొడంగల్ లో ముదిరాజ్ భవనాల మంజూరు చేయాలని కోరారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముదిరాజ్ లకు బీసీ డి గ్రూప్ బీసీ ఏ లోకి మార్చే విషయంపై బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్ ను ఆదేశించారు.అక్కడే ఉన్న తెలంగాణ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కు సూచన చేస్తూ గ్రూప్ మార్పిడి విషయంపై పర్యవేక్షణ చేసి అవసరమయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.అదే విధంగా ముదిరాజ్ సంఘాలకు భవనాలు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు.ఈసందర్భంగా ముఖ్యమంత్రి ని కలిసిన వారిలో జిల్లా ముదిరాజ్ సంఘం అధ్యక్షులు వేణుగోపాల్ ముదిరాజ్ ,కోస్గి మండల అధ్యక్షులు తుడుం శ్రీనివాస్ ముదిరాజ్, ముదిరాజ్ సంఘం నాయకులు శ్రీకాంత్, చిన్నికృష్ణ ,సత్యపాల్, నరసప్ప, బాలయ్య ,వెంకటయ్య, పకీరప్ప, నారాయణ, మాజీ ఎంపీపీ వెంకటయ్య, మాజీ ఎంపీటీసీ నర్సింలు నాయుడు, జయరాములు తదితరులు పాల్గొన్నారు.

## కోయిల్ సాగర్ లో సండే సందడి రెండు గేట్లు తెరిచివేత



**దేవరకద్ర మేజర్ న్యూస్ :** జిల్లాలోని మధ్యతరహ ప్రాజెక్టు అయినటువంటి కోయిల్ సాగర్ సార్ ప్రాజెక్టు. గేట్లు తెరవడంతో సండే హాలిడే కావడంతో. జిల్లా నలమూల నుంచే కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి కూడా భారీ ఎత్తున కోయిల్ సాగర్ ప్రాజెక్టును సందర్శించి. ఆనందం వ్యక్తం చేస్తున్నారు కొంతమంది యువకులు. సెల్ఫీ ఫోటోలు దిగుతూ ఆనంద ఉత్సవంలో చల్లటి వర్షా వాతావరణం గేట్లు తేరవడంతో. చిందులేస్తున్నారు. ప్రాజెక్టు వద్ద జనాలు ముమ్మరంగా. రావడంతో పర్యటక కేంద్రంగా. మారింది. ప్రాజెక్టు వద్ద సౌకర్యాలు ఏర్పాటు చేసి ప్రయాణికులకు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకుంటే బాగుంటుందని ప్రజలు కోరుతున్నారు.

## అక్రమంగా పొలం దున్నారని ఫిర్యాదు



**నవాబుపేట్ మేజర్ న్యూస్:** మండల పరిధిలోని కొల్లూరులో కాకర్లపాటి ఫకీరయ్య,శోభలకు చెందిన పొలాన్ని అదే గ్రామానికి చెందిన దయాధులైన కాకర్లపాటి మల్లయ్యతో పాటు ఐదుగురు ఆదివారం అక్రమంగా దున్నేశారంటు బాధితుడు ఆదివారము పోలీసులకు ఫిర్యాదు చేశారు.ఫకీరయ్యకు చెందిన 0.39గుంటల భూమి,శోభకు చెందిన 0.13గుంటల భూమిని అక్రమంగా దున్నినట్లు,బాధితుడు పకీరయ్య ఫిర్యాదులో పేర్కొన్నారు.

## యూరియా లేదంటూ తప్పుడు ప్రచారం తగదు



**తెలకపల్లి మేజర్ న్యూస్ :** తెలకపల్లిమండల కేంద్రంలోనిసింగిల్ విండో ఎరువుల దుకాణాల్లో యూరియా లేదంటూ ఈనెల 16న కొందరు తప్పుడు ప్రచారం చేయడం యూరియా జరిగిందని సింగిల్ విండో చైర్మన్ భాస్కర్ రెడ్డి విచారం వ్యక్తం చేశారు, తెలకపల్లి చిన్న ముద్దునూరు,పెద్దూరు గ్రామాల్లో సింగల్ విండో ఎరువుల దుకాణాల్లో రైతులకు ఎరువులు సరఫరా చేస్తున్నామని చెప్పారు, వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో తెలకపల్లి లో మాత్రమే ఎరువులు అందజేయడంతో రైతులు ఒకసారిగా ఎగబడడం జరిగిందన్నారు, వెంటనే యూరియా దిగుమతి చేయడం జరిగిందని రైతులందరికీ ఎలాంటి కొరత లేకుండా యూరియా పంపిణీ చేయడం జరుగుతుందని సింగల్ విండోచైర్మన్ భాస్కర్ రెడ్డి ప్రకటించారు.

## ఎస్సై కళ్యాణ్ కి శుభాకాంక్షలు తెలియజేసిన పులిపాటి వెంకటేష్



గద్వాల ప్రతినిధి మేజర్ న్యూస్: గద్వాల జిల్లా కేంద్రం నందు గద్వాల పట్టణంలో టౌన్ ఎస్ఐ పుట్టినరోజు సందర్భంగా. ఎస్సై కళ్యాణ్ కి శాలువతో సత్కరించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన జోగులాంబ గద్వాల జిల్లా పద్మశాలి జిల్లా అధ్యక్షుడు మాజీ కౌన్సిలర్ పులిపాటి వెంకటేష్ మరియు గద్దం శ్యాము.

# ఇందిరమ్మ ఇళ్ల'కు ఆటంకాలు

**- ఇసుక కొరత, సిమెంటు ధరలతో ఇబ్బంది .**

**- నామమాత్రంగా మారిన ప్రైస్ మానిటరింగ్ కమిటీలు**

**- ఉన్నతాధికారులు చొరవ తీసుకోవాలంటున్న లబ్ధిదారులు**

**నారాయణ పేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** ఇసుక కొరత ఓవైపు పెరిగిన ధరలు మరోవైపు ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులను అతలాకుతలం చేస్తున్నాయి. ప్రభుత్వం మంజూరు చేసే మొత్తానికి, చేసే ఖర్చు రెట్టింపు కానుండడంతో ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సిమెంట్, స్టీలు, ఇటుకలను తక్కువ ధరకు ఇప్పించేలా చర్యలు తీసుకుంటే ఇళ్ల నిర్మాణాల్లో వేగం పెరుగుతుందని పేర్కొంటున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇం దిరమ్మ ఇళ్ల పథకంలో లబ్ధిదారులకు ఇళ్ల నిర్మాణం లో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఇసుక, సిమెం టు, ఇటుకల ధరలు ఆకాశాన్నంటడంతో ప్రభుత్వ నిర్దేశిత వ్యయంలో ఇంటి నిర్మాణం పూర్తికావడం కష్టమేనన్న అనుమానాలున్నాయి. ఇందిరమ్మ లబ్ధిదారులకు ఇసుక సేకరణ ప్రధాన సమస్యగా మారింది. మరోవైపు సిమెంట్, ఇనుము ధరలు భారీగా పెరిగిన నేపథ్యంలో ఇంటి నిర్మాణం లబ్ధిదారులకు భారంగా మారింది. ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లకు రూ.5లక్షలు చెల్లిస్తున్నప్పటికీ లబ్ధిదారులకు ఇంతకు రెట్టింపు స్థాయిలో ఖర్చు పెట్టాల్సి వస్తుందని చెబుతున్నారు. వీలైనంత వరకు ఇసుక, సిమెంట్ ధరలను అందుబాటులోకి తెస్తే ప్రభుత్వం ఆశించినరీతిలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు కొనసాగి ప్రభుత్వ లక్ష్యం నెరవేరుతుందని, ఆ దిశగా ఉన్నతాధికారులు చొరవ తీసుకోవాలని లబ్ధిదారులు కోరుతున్నారు. **ఇసుక కొరతపై ప్రస్తావన :** నారాయణ పేట జిల్లాలో ఇందిరమ్మ ఇళ్లకు ప్రభుత్వం ఉచితంగా ఇసుకను కేటాయించినా లబ్ధిదారులకు ఇసుక అందుబాటు లో లేని పరిస్థితి కొనసాగుతోంది. జిల్లా సమీక్షా సమావేశంలో ఇసుక కొరతపై నారాయణ పేట మండలంలో ఇసుక రీచ్‌లు లేనందున ఇందిరమ్మ లబ్ధిదారులకు ఇసుక అందుబాటులో లేదని, వారికి పొరుగున మండలాల్లో అయిన మగనూరు, మద్దూరు మండల ల నుండి ఇసుకను కేటాయించిన కూడా ఇసుక మాఫియా ఇందిరమ్మ ఇళ్ల పేరుతో అక్రమంగా బయట ఒకో ట్రిప్ కు 6000 రూపాయలు అమ్ముకుంటూన్నారు జిల్లాలోని స్థానికంగా ఉన్న చిన్న, చిన్న వాగులను ఇప్పటికే ఇసుక మాఫియా లూటీ చేయడంతో ఇసుక లేకుం డా పోయిందని, క్షేత్రస్థాయి పరిస్థితిని గుర్తించి అధికారులు ఈ మండలాల లబ్ధిదారులకు వేరే ప్రాంతాల్లో ఇసుకను కేటాయించాలని లబ్ధిదారులు కోరుతున్నారు. అదే విధంగా ఇసుక రీచ్‌లు ఉన్న చోట సైతం నాణ్యమైన ఇసుకను ఇందిరమ్మ లబ్ధిదారులకు ఇవ్వడం లేదని, దీంతో లారీకి రూ.35వేల వరకు చెల్లించి బ్లాక్‌లో ఇసుకను కొనాల్సి వస్తుందని లబ్ధిదారులు వాపోతున్నారు. కలెక్టర్లు, మైనింగ్ అధికారులు ఈ విషయమై క్షేత్రస్థాయి పరిశీలన జరిపి వాస్తవికత ఆధారంగా సమీక్షించి ఇసుకను కేటాయించాలని లబ్ధిదారులు కోరుతున్నారు. **నామమాత్రంగా కమిటీలు :** ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు తక్కువ ధరకు సిమెంట్, ఇనుము, ఇటుకలు అందించేందుకు వీలుగా వ్యాపారులను ఒప్పించడంతోపాటు, ధరలను పెంచకుండా నియంత్రించే నిమిత్తం ఏర్పాటు చేసిన మండల స్థాయి ప్రైస్‌మానిటరింగ్ కమిటీలు నామమాత్రంగా మారాయి. ఈ కమిటీలు ఏర్పాటయినప్పటికీ ఇందిరమ్మ లబ్ధిదారులకు తక్కువ ధరకు సిమెంటు, ఇటుకలు, ఇనుమును అందించలేకపోతున్నారని, దీంతో వ్యాపారులు చెప్పిన ధరకే కొనుగోలు చేయాల్సి వస్తుందని లబ్ధిదారులు చెబుతున్నారు. ప్రధానంగా సిమెంట్ ఇటుకల్లో నాణ్యత ఉండడం లేదని, దీంతో మట్టి ఇటుకలు కొనుగోలు చేస్తున్నామని, దీంతో ఖర్చు పెరుగుతుందని లబ్ధిదారులు వాపోతున్నారు. సిమెంట్, ఇటుకల ధరలు పెరగకుండా తక్కువ ధరకు వచ్చేలా అధికారులు చర్యలు తీసుకోవాలని లబ్ధిదారులు కోరుతున్నారుప్రభుత్వం నుంచి ఇసుక కొరత లేకుండా, సిమెంట్, ఇటుకలు సరసమైన ధరల్లో నాణ్యమైనవి అందేలా చర్యలు తీసుకుంటే ఈ ఇళ్ల నిర్మాణం వేగవంతంగా సాగుతుందని, లేదంటే నిర్మాణంలో జాప్యం.. పథకం అమలుకు భారంగా మారుతుందని లబ్ధిదారులు పేర్కొంటున్నారు.

## 2% బీసీ రిజర్వేషన్ల కోసం నడిగడ్డ లో మరో ఉద్యమాన్ని ఉధృతం చేస్తాం

**- అఖిలపక్ష కమిటీ,ప్రజాసంఘాలు, కుల సంఘాలు, ఉపాధ్యాయ సంఘాలు,రైతు సంఘాలు**



**గద్వాల ప్రతినిధి మేజర్ న్యూస్:** గద్వాల పట్టణంలోని బి సి టీచర్స్ యూనియన్ ఆఫీసులో 42 శాతం బీసీ రిజర్వేషన్ల కోసం కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్లో చట్టం చేసి అమలు చేయాల్సిందేనని, కేంద్ర ప్రభుత్వాన్ని నలభై రెండు శాతం బీసీ రిజర్వేషన్ల కోసం చట్టం చేసి వెంటనే అమలు చేయాలని, తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చాలని డిమాండ్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వివిధ సంఘాల నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం శాసనసభ తీర్మానం చేసి 42% బీసీ రిజర్వేషన్ల కోసం కేంద్రానికి ఆమోదం కోసం పంపినారు. బీసీ ప్రధానిగా ఉండిన కేంద్ర ప్రభుత్వం బీసీలను మోసం చేస్తూ 42 శాతం రిజర్వేషన్ల కోసం పార్లమెంటులో చట్టం చేయకుండా రిజర్వేషన్లకు మతం రంగు పులుముతున్నదని విమర్శించారు. రిజర్వేషన్లు ఇచ్చేది మత ప్రాతిపాదికన కాదని, వెనుకబడిన వర్గాలకు ఆర్థిక,రాజకీయ,సామాజిక సమాన అవకాశాలు కల్పన కోసం అన్న అంశాన్ని బిజెపి పక్కన పెడుతుందని విమర్శించారు. విద్య,ఉద్యోగ, ఉపాధి అవకాశాలలో సమానత్వాన్ని నిరాకరిస్తున్నదని,అందుకే బీజేపీ బీసీ రిజర్వేషన్లను పక్కన పెట్టాలని భావిస్తుందన్నారు, కేవలం తెలంగాణ రాష్ట్రంలో మత ప్రతిపాదికన ప్రజలను విభజించడం కోసం రిజర్వేషన్లను మతానికి పరిమితం చేస్తున్నారని విమర్శించారు. చట్ట సవరణ చేసి భారత రాజ్యాంగంలోని తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చాలని, ఆ దిశగా బీసీ రిజర్వేషన్లకు సైతం రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు.తెలంగాణ సాయుధ రైతంగా పోరాట పురిటిగడ్డ తెలంగాణలో బిజెపి విభజన, విద్వేష రాజకీయాలను తెలంగాణ సమాజం అంగీకరించదన్నారు. రాష్ట్రంలోని బిజెపి నాయకులు సైతం బాధ్యతారాహిత్యంగా మాట్లాడుతూ విద్వేష రాజకీయాలను ప్రోత్సహిస్తున్నారని వెంటనే వారి వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీకి సైతం రిజర్వేషన్లపై చిత్తశుద్ధి లేనట్లు కనిపిస్తున్నదని అన్నారు.బీసీ రిజర్వేషన్ల కోసం కేంద్రంపై ఒత్తిడి చేయాలని .కేంద్ర ప్రభుత్వంపై రిజర్వేషన్ల సాధనకై తక్షణమే 42 శాతం రిజర్వేషన్ల కోసం పార్లమెంట్లో చట్టం చేసి అమలు చేయాలని డిమాండ్ చేశారు. బడుగు బలహీనవర్గాలకు రిజర్వేషన్ల ద్వారా అందుతున్న కొద్దిపాటి సహాయాన్ని సైతం నిర్వీర్యం చేసేందుకు, కేంద్ర ప్రభుత్వం చేస్తున్న కుటిల యత్నాలను ప్రజల ముక్తకంఠంతో వ్యతిరేకించాలని కోరారు. భవిష్యత్ కార్యక్రమం ధర్నాలు, రిలే దీక్షలు, సదస్సులు ,చివరగా భారీ బహిరంగ సభ వివిధ కార్యక్రమాల ద్వారా 42% బి సి రిజర్వేషన్లను సాధించుకుందాం అని వాక్తలు మాట్లాడడం జరిగింది. ఎం వాల్మీకి ,కే వినోద్ కుమార్ ,నాగర్ దొడ్డి వెంకటరాములు, ఎం మస్తుదన్ బాబు సంకర ప్రభాకర్, గోపాల్ రెడ్డి, ఆర్ మోహన్ సార్, టవర్ మార్బుల్, కోళ్ల ఉశేన్, రహమతుల్లా, గోపాల్ యాదవ్, టీచర్ యూనియన్ నాయకులు, బుచ్చన్న, లక్ష్మీనారాయణ, ప్రతాప్, దామోదరూ, బాంషప్ రామకృష్ణ సాధతుల్లా. తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో బోనాల వేడుకలు...





**- ఉడీత్యాల గ్రామంలో వైభవంగా కట్ట మైసమ్మ బోనాలు...**

**- బిఆర్ఎస్ యువ నాయకుడు ఆవుల నరేందర్ ఆధ్వర్యంలో పలారం బండి ఊరేగింపు...**

**- ఆకట్టుకున్న పోతురాజుల విన్యాసాలు...**

**- కార్యక్రమానికి హాజరైన మాజీ మంత్రి డాక్టర్ లక్ష్మారెడ్డి...**

**బాలానగర్, మేజర్ న్యూస్ :** తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకగా బోనాల వేడుకలు నిలుస్తాయని, ఆధ్యాత్మిక వాతావరణం కనబరుస్తాయని మాజీ మంత్రివర్యులు, జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే డాక్టర్ లక్ష్మారెడ్డి అభిప్రాయపడ్డారు. ఈ మేరకు మహబూబ్ నగర్ జిల్లా బాలానగర్ మండలం ఉడిత్యాల గ్రామంలో ఆదివారం కట్టమైసమ్మ బోనాల వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. గ్రామంలోని పురవీధుల గుండా మహిళలు తమ బోనాలను నెత్తిపైన పెట్టుకొని భారీ ఊరేగింపు నిర్వహించారు. అమ్మవార్లకు నైవేద్యాన్ని సమర్పించారు. గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఆవుల నరేందర్ ఆధ్వర్యంలో పలారం బండ్ల ఊరేగింపు కార్యక్రమం ఆకట్టుకుంది. పోతురాజుల విన్యాసాలు పలువురిని ఆకర్షించాయి. చిన్న పెద్ద తేడా లేకుండా బోనాల వేడుకల్లో పాల్గొని తమ సంస్కృతి సంప్రదాయాన్ని కొనసాగించారు. అంతకుముందు పలువురు పార్టీల నాయకులు గ్రామంలో జరిగిన బోనాల వేడుకలో పాల్గొని గ్రామస్తులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఇతర పార్టీల నాయకులతో పాటు మహిళలు, యువకులు, గ్రామ పెద్దలు, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కొండారెడ్డిపల్లి చెరువును సందర్శించిన శివకుమార్ రెడ్డి



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** నారాయణపేట పట్టణంలోని కొండరెడ్డిపల్లి చెరువును ఆదివారం మాజీ డీసీసీ అధ్యక్షుడు కుంభం శివకుమార్ రెడ్డి సందర్శించారు. చెరువు అలిగు పారాడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మంచిగా వానలు కురిసి చెరువులు నిండుకుండలా మారుతు న్నాయని అన్నారు. నియో జకవర్గంలోని ప్రతి గ్రామం లోని చెరువు నిండి రైతులకు పుష్కలంగా నీరు అందాలని, భూగర్భ జలాలు పెరగాలని ఆకాంక్షించారు.

## ఈదమ్మగడ్డలో ఘనంగా ఈదమ్మ తల్లి బోనాలు...
### గ్రామ పెద్దలు లచ్చిరాం నాయక్ తదితరుల ఆధ్వర్యంలో ప్రశాంతంగా బోనాల పండగ...



**బాలానగర్ మేజర్ న్యూస్ :** బాలానగర్ మండల పరిధిలోని ఈదమ్మ గడ్డ తండాలో ఈదమ్మ తల్లి బోనాల వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఈదమ్మ గడ్డ తండాకు చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు లచ్చిరాం నాయక్ తదితరుల ఆధ్వర్యంలో బోనాల వేడుకలను ఊరేగింపుగా నిర్వహించారు. గ్రామానికి చెందిన మహిళలు బోనాలను నెత్తిపై పెట్టుకుని ఊరేగింపుగా అమ్మవారి ఆలయానికి చేరుకుని నైవేద్యాన్ని సమర్పించారు. డీజే స్టేప్పులు పోతురాజుల విన్యాసాలతో వేడుకలు పలువురిని విశేషంగా ఆకర్షించాయి. చిన్న పెద్ద అన్న తారతమ్యం లేకుండా ఉత్సాహంగా ఈదమ్మ గడ్డ తండా ప్రజలు బోనాల వేడుకల్లో పాల్గొన్నారు. బోనాల వేడుకలకు సహకరించిన గ్రామ మహిళలకు పెద్దలకు ప్రతి ఒక్కరికి లచ్చిరాం నాయక్, దేవుజ్యా నాయక్, చందర్ నాయక్ తదితరులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## నిర్వాసితులకు న్యాయమైన పరిహారం ఇవ్వాలి
### జిల్లా లీగల్ సెల్ కన్వీనర్ నందు నామాజీ



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** నారాయణపేట – కొడంగల్ ఎత్తిపోతల పథకం లో భూములు కోల్పోయిన రైతులకు న్యాయమైన పరిహారం ఇవ్వాలని జిల్లా బిజెపి లీగల్ సెల్ కన్వీనర్ నందు నామాజీ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ముఖ్య మంత్రి రైతుల పరిహారం విషయంలో ద్వంద్వ వైఖరి అవలంబిస్తున్నారనీ విమర్శించారు. ఉమ్మడి జిల్లాలోని లగచర్ల లో ఫార్మా కంపెనీ కోసం భూములు సేక రించి అక్కడ ఎకరాకు 23 లక్షల పరిహారం ఇచ్చి నారా యణపేట లో మాత్రం శాశ్వత సాగునీటి సమస్య పరిష్కా రం కోసం రైతులు భూములు ఇవ్వడానికి ముందుకు వస్తుం టే ప్రభుత్వం మాత్రం అరకొ రగా ఎకరాకు 14 లక్షల పరి హారం ఇవ్వడం ఏమాత్రం సమంజసం కాదనీ అన్నా రు. న్యాయమైన పరిహారం ఇచ్చి ఇంట్లో ఒకరికి ఉద్యోగం ఇచ్చి రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశా రు. లేకపోతే ఎత్తిపోతల పనులకు ఆటంకం జరగ కుండానే న్యాయ పోరాటం చేస్తామని స్పష్టం చేశారు.

## సిపిఐ నాల్గవ రాష్ట్ర మహాసభ ల గోడపత్రిక విడుదల



**గోపాలపేట మేజర్ న్యూస్ :** సిపిఐ నాలుగవ రాష్ట్ర మహాసభల గోడపత్రికలను సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు శ్రీరామ్ వనపర్తి నియోజకవర్గ కార్యదర్శి రమేష్ కార్యవర్గ సభ్యుడు జె చంద్రయ్యలు మండల కేంద్రంలోని బస్టాండ్ దగ్గర ఉన్న అంబేద్కర్ విగ్రహాల వద్ద విడుదల చేశారు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కుత్బుల్లాపూర్ మండలం గాజుల రామారావు లోఈనెల 20 నుంచి 22వ తేదీ వరకు రాష్ట్ర మహాసభలు జరుగుతాయని ప్రతినిధులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు కే శ్రీరామ్ మాట్లాడుతూ 1925 డిసెంబర్ 26న ఉత్తరప్రదేశ్ రాష్ట్రం కాన్పూర్ లో ఆవిర్భవించిన సిపిఐ వందేళ్లుగా పేద ప్రజల హక్కుల కోసం పోరాడుతూ వస్తుందన్నారు ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి మంకాలి శాంతయ్య గ్రామ కార్యదర్శి కురుమూర్తి నాయకులు సుదర్శన్ బంగారి రాజు మొగిలి అఖిల్ సాదిక్ తదితరులున్నారు.

## నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల పథకంలో భాగంగా భూ నిర్వాసితులకు మద్దతుగా

**- మాజీ డీసీసీ అధ్యక్షులు : కుంభం శివ కుమార్ రెడ్డి**





**దామరగిద్ద మేజర్ న్యూస్ :** నారాయణపేట-కోడంగల్ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు కింద భూములు కోల్పోతున్న రైతులకు ప్రభుత్వం మార్కెట్లో ఉన్న ధరను కట్టి ఇవ్వాలని డిమాండ్ చేస్తున్న రిలే నిరాహార దీక్షలు 11 వ రోజు కు చేరింది. పరిహారం 20-30 లక్షలు ఇవ్వాలని కోరుతూ అలాగే పూర్తిగా భూములు కోల్పోతున్న రైతులకు ఇంట్లో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని కోరారు. అయితే ఆదివారం నారాయణపేట నియోజక వర్గ ఇంచార్జ్ మాజీ డీసీసీ అధ్యక్షులు కుంభం శివ కుమార్ రెడ్డి రిలే నిరాహార దీక్ష శిబిరానికి చేరుకొని వారితో మాట్లాడుతూ కానుకుర్తి రిజర్వాయర్ కింద భూములు కోల్పోతున్న రైతుల సమస్యలను ముఖ్యమంత్రితో చర్చించి వారికి నష్ట పరిహారం ఎక్కువ ఇప్పించేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా రైతులకు కేవలం నాలుగు రోజుల వ్యవధిలోనే నష్టపరిహారం చెక్కులను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఎన్నో ఏళ్ల కలగా ఉన్న నారాయణపేట-కొడంగల్ ఎత్తిపోతల పథకం పూర్తి అయి సాగునీరు అంది ఈ ప్రాంతం సస్యశ్యామలం అవుతుందని అన్నారు. భవిష్యత్తులో ఈ ప్రాజెక్టు కింద భూములు కోల్పోతున్న రైతులకు నష్టపరిహారం 14 లక్షల కన్నా ఎక్కువ వచ్చిన ఎంత ఎక్కువ వస్తే అంత రైతులకు అందజేస్తామని హామీ ఇచ్చారు. అదేవిధంగా రైతులు ప్రైవేట్ సర్వేయర్ తో సర్వే చేయిస్తే ఎవరి భూమి ఎంత పోతుందో ఎవరెవరి ఇండ్లు ఎన్ని పోతున్నాయో వారికి ఎంత నష్టం జరుగుతుందో తెలుస్తుందన్నారు. దానికి రైతులు ముందు మా భూములకు నష్ట పరిహారం ఎంత ఇస్తారో తెలిసే వరకు సర్వే చేసేది లేదని అన్నారు. అయితే దామరగిద్ద తహాశీల్దార్ తిరుపతయ్య కు ఫోన్ చేసి సోమవారం ఉదయం 9:30 గంటలకు కానుకుర్తి గ్రామానికి వచ్చి రిజర్వాయర్ కింద భూములు కోల్పోతున్న రైతుల కొంత మంది పేర్లు లేవని అట్టి వారు నష్టపోకుండా వారి పేర్లు నమోదు చేయాలని సూచించారు. ఇట్టి కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ సదాశివరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ పుట్టి ఈదప్ప మండల నాయకులు కానుకుర్తి గ్రామ మాజీ సర్పంచ్ బసి రెడ్డి, మాజీ ఎంపీపీ వెంకట్ రెడ్డి, భీం రెడ్డి, జ్ఞానేశ్వర్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన తీజ్ ఉత్సవాలు
### భారీ ర్యాలీ, నృత్యాలతో నిమజ్జనం



**లింగాల మేజర్ న్యూస్ :** బంజరులు సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే తీజ్(మొలకల) పండుగ ఆదివారం లింగాలలో ఘనంగా ముగిసాయి. లంబాడిల జీవనంలో విశేష ప్రధాన్యత కలిగి ఉండి అవివాహిత ఆడపిల్లలు శ్రావణమాసంలో ప్రత్యేకంగా జరుపుకునే మొలకల పండుగైన తీజ్ ఎంతో వైభవంగా జరుపుకున్నారు. తొమ్మిది రోజుల పాటు జరుపుకునే ఈ ఉత్సవాలలో ప్రతి రోజు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. మేరమ్మ ఆలయ ప్రాంగణంలో ఏర్పాటుచేసిన ఊయల ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఆడపిల్లలు కుటుంబ సభ్యులతో కలిసి ఉత్సాహంగా, ఉల్లాసంగా ఉయ్యాల ఊగుతూ ప్రత్యేక అనుభూతిని పొందారు. చివరి 9వరోజు బంజారా కాలనీలో గల మేరమ్మ ఆలయంలో ఆనాదిగా వస్తున్న ఆచార పద్ధతుల ప్రకారం కుల దేవతకు ప్రత్యేక పూజలు చేశారు. అదేవిధంగా బంజారాల జీవనంలో సాంస్కృతిక ధార్మికంగా తీసుకొచ్చిన సంత్ సేవాలాల్ మహారాజును కొలుస్తూ పాటలు పాడి కీర్తించారు. అనంతరం పెళ్లి కాని గిరిజన అమ్మాయిల తీజ్ బుట్టలను తలమీద పెట్టుకొని అక్కడ వరుసగా కూర్చున్న బంజారా కులపెద్దల తలపాగాలో మొలకలను పెట్టి ఆశీర్వాదం తీసుకున్నారు. వర్షం కురుస్తున్నప్పటికీ డప్పు చప్పుళ్ల మధ్య ఆడ మగ చిన్న పెద్ద తారతమ్య భేదాలు లేకుండా సాంప్రదాయ బద్ధంగా నృత్యాలు చేస్తూ ఆటపాటలతో మేరమ్మ ఆలయం నుండి సామూహికంగా బయలుదేరి గ్రామ శివారులోని చెరువులో తీజ్ లను నిమజ్జనం చేశారు. పచ్చదనానికి గుర్తుగా గోధుమ మొలకల వేడుకల్లో పాల్గొనటానికి సుదూర ప్రాంతాల నుండి బంధుమిత్రుల రాకతో పండుగ వాతావరణంతో ప్రతి ఇల్లు కళకళలాడాయి.

## నూతన రేషన్ కార్డులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ



**వంగూరు మేజర్ న్యూస్ :** మండలంలోని వెంకటాపూర్ మాచినేనిపల్లి గ్రామాల లబ్ధిదారులకు ఆదివారం అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ నూతన రేషన్ కార్డులను అందజేశారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం అర్హులైన లబ్ధిదారులకు 33లక్షల నూతన రేషన్ కార్డులను అందజేసినట్లు తెలిపారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నో నిబంధనలు పెట్టి నిరుపేదలకు నూతన రేషన్ కార్డు లను ఇవ్వలేకపోయిందని విమర్శించారు. రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులైన వారందరికీ నూతన రేషన్ కార్డులను అందజేసి సన్నబియ్యాన్ని పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ఇంకా అర్హులు ఎవరైనా రేషన్ కార్డులు రానివారు ఉంటే దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. రాష్ట్రం ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని కల్పించినట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేదల సంక్షేమం కోసం పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో రమేష్ గౌడ్ యాదగిరిరావు అల్వాల్ రెడ్డి శంకర్ యాదవ్, హరీష్ రెడ్డి తిరుపతి రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.

## సైబర్ నేరగాళ్ల చేసే మోసాలు వల్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి





**దేవరకద్ర మేజర్ న్యూస్ :** ప్రస్తుత సమాజంలో జరుగుతున్నటువంటి సైబర్ నెరగల మోసాలు రోజురోజుకు ఎక్కువవుతున్నాయి. వారు చేసే మోసాలు వల్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని. జిల్లా. డీఎస్పీ. వెంకటేశ్వర్లు. సిఐలు. భూత్పూర్. సీఐ. రామకృష్ణ. మరియు. శ్రీనివాసులు. తెలియజేశారు. నేడు సమాజంలో రోజురోజుకు సైబర్ క్రైమ్ మోసగాళ్లు ఎక్కువ అవుతున్నారు తెలియని అమాయక ప్రజల నుంచి చాలా డబ్బులు కాజేస్తున్నారు. లక్ష పెట్టుబడి పెడితే రెండు లక్షలు ఇస్తాం ఫోన్ కాల్స్ చేసి మీ అకౌంట్ లో 10 లక్షలు పడ్డాయి ఓటిపి చెప్పండి అని ఇలాంటి రాంగ్ కాల్స్ వస్తుంటాయి జాగ్రత్తగా గమనించి అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు సూచించారు. నేడు మండల కేంద్రంలోని. స్థానిక ఎస్సై నాగన్న వారి ఆధ్వర్యంలో జిల్లా డి.ఎస్.పి.ఎస్పీల బృందం మరియు ఎస్సైలు కానిస్టేబుల్ లో. దాదాపుగా వంద మందితో దేవరకద్ర మండల కేంద్రంలోని కాటన్ సర్చ్ నిర్వహించారు. ప్రతి ఏరియా ఇల్లు తిరిగి సోదాలు చేస్తూ టూవీలర్ వాహనాలు ఇతర వాహనాలు ఉన్న వాళ్ళని పరిశీలించి అన్ని విధాలుగా కాగితాలు ఉన్నాయా లేదా చూసి లేని వాటికి ఫైన్ లు విధించడం జరిగిందని వారందరికీ అవగాహన కల్పించడం జరిగిందని వారు తెలియజేశారు. జిల్లా. డి.ఎస్.పి.ఎస్పీలు. పోలీసు వారి బృందం తదితరులు పాల్గొన్నారు.

## ఆపత్కాలంలో ఆప్త మిత్రునికి ఆర్థిక సహాయం అందజేసిన ఆప్త మిత్రులు



**మదనాపురం మేజర్ న్యూస్:** మదనాపురం మండలం కొన్నూరు గ్రామానికి చెందిన వాకిటి బాలరాజు తండ్రి వాకిటి కురుమన్న గత కొన్ని రోజుల క్రితం అనారోగ్యంతో మరణించారు. విషయం తెలుసుకున్న స్నేహితులు ఆపత్కాలంలో స్నేహితుని కుటుంబానికి ఆర్థిక సహాయం గా 37000 రూపాయలు అందించారు. ఈ కార్యక్రమంలో మహేష్, రాజు, కృష్ణ, రవి, అశోక్, నరసింహ, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదభరితంగా మలుపు





**గోపాలపేట మేజర్ న్యూస్ :** గోపాలపేట నుండి హైదరాబాద్ వెళ్లే ఆర్ అండ్ బి రోడ్డు లో మలుపు ప్రమాద భరితంగా ఉన్నదని పలువురు వాహనదారులు వాపోతున్నారు గోపాలపేట నుండి బుద్దారం గ్రామం మధ్యలో ఉన్న ఈ మలుపు ప్రమాదకరంగా ఉన్నదని ఎదురుగా వస్తున్న వాహనాలు సరిగా కనపడవు దీంతో రెండు వాహనాలు ఎదురెదురుగా వచ్చిఢీకొనే పరిస్థితి ఉందని అంటున్నారు అంతేకాక మలుపు దగ్గరలోనే కల్వర్టు ఉండడంతో కల్వర్టులో పడుతామేమోనని వాహన దారులు ఆందోళనకు గురవుతున్నామని అంటున్నారు గతంలో కల్వర్టు ఉన్న విషయాన్ని తెలవక వాహనాలు అందులో పడిపోయిన సంఘటనలు ఉన్నవి మలుపుచోట కనపడకుండా ఇరువైపులా భారీగా కంపచెట్లు ఉండడంతో అటు నుంచి వచ్చే వాహనాలు అగుపించడం లేదని సంబంధిత అధికారులు చొరవ తీసుకొని రోడ్డుకు ఇరువైపులా ఉన్న ముళ్ళ చెట్లను తొలగించి ఎదురుగా వస్తున్న వాహనాలు అగుపిచేతట్లు ఏర్పాటు చేయాలని అంతేగాక స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేస్తే మేలు అవుతుందని అంటున్నారు ప్రతిరోజు ఈ రోడ్డు పైన వందలాది వాహనాలు వస్తూ పోతుంటాయని ప్రమాదాలు జరగకుండా ముందు జాగ్రత్తలు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## ఎమ్మెల్యే ని మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించిన 22 వ వార్డ్ మాజీ కౌన్సిలర్



**గద్వాల ప్రతినిధి మేజర్ న్యూస్:** జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నందు ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి కి గద్వాల టౌన్ 22వ వార్డ్ మాజీ నాగరాజు నాయకులు జనార్ధన్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి పుష్పగుచ్ఛం ఇచ్చి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి ఆనంద్ గౌడు,మాజీ కౌన్సిలర్ శ్రీను ముదిరాజ్, నాయకులు కురుమన్న రామాంజనేయులు నాగేంద్ర యాదవ్, దౌలన్న లక్ష్మన్న గంట రమేష్, నాగులు యాదవ్, వీరేష్, ఆంజనేయులు, రాజు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## టిప్పర్ ఢీకొని యువకుడు మృతి..



**కోస్గిమేజర్ న్యూస్:** టిప్పర్ ఢీకొని యువకుడు మృతి చెందిన సంఘటన కోస్గి పట్టణంలో ని శివాజీ చౌక్ లో చోటుచేసుకుంది. ఆదివారం కోస్గి పట్టణంలో శివాజీ చౌరస్తాలో టిప్పర్ ఢీకొని బైక్ పై వెళ్తున్న దౌల్తాబాద్ గ్రామానికి చెందిన మొగులయ్య (26) మృతి చెందాడు.సమాచారం అందుకున్న కోస్గి పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్ట్ మాస్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.ప్రమాదానికి కారణమైన టిప్పర్ ను పోలీసులు స్వాధీనం చేసుకొని స్టేషన్ కు తరలించారు. మృతుడు మొగులప్పకు భార్య ఇద్దరు పిల్లలు ఉన్నట్లు సమాచారం.

## నిరుపేదల ఆరోగ్యానికి అండగా నిలుస్తున్న ఎమ్మెల్యే మేఘారెడ్డి



**రేవల్లి మేజర్ న్యూస్ :** నిజకవర్గంలో ప్రజలు ఆర్థిక స్తోమత లేక తాము మెరుగైన వైద్యం చేయించుకోలేకపోతున్నామని తనను ఆశ్రయించిన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం తరఫున వారి చికిత్సకు సరిపోయేంత ఏల్ ఓ సి లను మంజూరు చేయించి వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి తనపై ప్రజలు ఉంచిన నమ్మకన్ని నిలబెట్టు కున్నారు. ఆయన రేవల్లి మండలం నాగపూర్ గ్రామానికి చెందిన కల్వకోలు సత్యం అనారోగ్యం తో నిమ్స్ ఆసుపత్రి లొ చికిత్స పొందుతున్నారు. అతనికి మెరుగైన వైద్యం చేయించుకునేందుకు గత నెలలో రూ. 5లక్షల రూపాయల ఏల్ ఓ సి మంజూరు చేసి, ప్రస్తుతం మరో ఏల్ ఓ సి రూ.3 లక్షలు రూపాయలు మంజూరు చేసి శనివారం శ్రీశైలం కుటుంబానికి ఎమ్మెల్యే మేఘ రెడ్డి అందజేశారు. దీనితో మొత్తం రూ. 8 లక్షల రూపాయలు విలువగల ఏల్ ఓ సి నీ బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే గారికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.పార్టీలకతీతంగా తన, మన బేధం లేకుండా ఆపదలో ఉన్నానంటే ఆయన ఆలోచించకుండా అపన్న హస్తము అందిస్తూ వస్తున్నారని కాంగ్రెస్ నాయకులు అన్నారు. ఈ కార్యక్రమం లో రేవల్లి మండలఅధ్యక్షుడు పర్వతాలు, లోడే శ్రీశైలం,మరికంటి వేణు యాదవ్,దొడ్డి కేశవులు, పర్వతాలు,మిద్దె రాములు పాల్గొన్నారు.

## సీఎం సహాయం నిధి చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే



**గద్వాల ప్రతినిధి మేజర్ న్యూస్:** జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు ధరూర్ మండలం వివిధ గ్రామానికి సంబంధించిన లబ్ధిదారులకు సీఎం సహాయ నిధికి నమోదు చేసుకున్న వారికి సీఎం సహాయం నిధి ద్వారా మంజూరైన చెక్కులను ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి చేతుల మీదుగా నర్సన్న 60000, బాని రామన్న 43500, యాసీన్స్ 43000, రాజేశ్వరి 39000, ఆంజనేయులు 38000, టీ . శివ కుమార్ 36000, గంగం పల్లి వీరేష్ 34000, కే . చిన్న మాశన్న 28000, మున్నూరు కాపు రాములు 26000, వెంకటేశ్వర్ రెడ్డి 26000, కే . సునీత 25000, సవారన్న 18000, దరెన్న చాకలి 17500, కె. ఉషారాణి 16000, పవన్ కుమార్ 14500, కే గోవిందు 10000, పద్మమ్మ 9000, కే . నర్సింహులు 7500, చెక్కులను ఎమ్మెల్యే చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వినియోగదారుల ఫోరం మాజీ ఛైర్మన్ గట్టు తిమ్మప్ప మాజీ జడ్పీ చైర్మన్ బండారి భాస్కర్ జిల్లా గ్రంథాలయ మాజీ ఛైర్మన్ జంబు రామన్ గౌడు, మాజీ ఎంపీపీ జె విజయ్ కుమార్, మాజీ వైస్ ఎంపీపీ సుదర్శన్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ ఆనంద్ గౌడు, రాఘవేంద్ర రెడ్డి , మాజీ సర్పంచ్ రఘువర్ధన్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ శ్రీను ముదిరాజ్, నాయకులు నజీర్ అహ్మద్, కృష్ణయ్య సార్ చంద్రశేఖర్ , శ్రీరాములు, నాగన్న , కర్రెప్ప, కురుమన్న రామాంజనేయులు గంట రమేష్ ,దౌలన్న లక్ష్మన్న, నాగేంద్ర యాదవ్, వీరేష్, రాజు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలను సందర్శించిన సిపిఎం టౌన్ కమిటీ సభ్యులు



**వనపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** వనపర్తి సిపిఎం టౌన్ కమిటీ ఆధ్వర్యంలో వనపర్తి ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల వెనకాల శిధిలావస్థలో ఉండే భవనాన్ని కూల్చి అన్యాక్రాంతం కాకుండా తిరిగి ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల డైనింగ్ హాల్ కు వినియోగించాలని సిపిఎం పట్టణ కార్యదర్శి పరమేశ్వరాచారి అన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు మాట్లాడుతూ ఈ యొక్క శిథిలావస్థలో ఉండే బిల్డింగును విద్యా సంస్థలు కాకుండా ప్రైవేట్ వారికి ఇవ్వాలని గతంలో ప్రయత్నాలు జరిగినవి కానీ ఇప్పుడు గౌరవ ఎమ్మెల్యే చొరవ తీసుకొని ఈ యొక్క శిథిలావస్థలో ఉన్న బిల్డింగ్ ను పునర్నిర్మించి ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల లో చదువుకుంటున్న విద్యార్థినిలకు డైనింగ్ హాలు కానీ లేదా వేరే విధంగా ఉపయోగపడే విధంగా చూడాలని ప్రైవేట్ వారికి ఎవరికి ఇవ్వకుండా ఉండాలని కళాశాలలో చదువుకునే విద్యార్థినిలకు డైనింగ్ హాల్ లేక ఎక్కడపడితే అక్కడ కూర్చొని తింటున్నారు ఇప్పటికైనా అధికారులు స్పందించి ఈ యొక్క శిథిలావస్థలో ఉండే బిల్డింగును నిర్మాణం చేసి జూనియర్ కళాశాలకు ఉపయోగపడే విధంగా చూడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టౌన్ కమిటీ సభ్యులు ,డి ,కురుమయ్య, జి, మదన్ ,జి ,గట్టయ్య ,జి, బాలస్వామి ,ఏ,రమేష్,ఎల్ ,బి సన్న ,రాబర్ట్ ,డి ,బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

## దిగ్విజయంగా జరుగుతున్న యజ్ఞ కార్యక్రమాలు



**గద్వాల ప్రతినిధి మేజర్ న్యూస్:** పవిత్ర శ్రావణమాసం సందర్భంగా జిల్లా కేంద్రంలోని దయానంద విద్యా మందిరంలో శ్రావణమాస యజ్ఞ కార్యక్రమాలు దిగ్విజయంగా జరుగుతున్నాయి. ఆర్య సమాజ్ ఆధ్వర్యంలో హరి కిషన్ వేదాలంకార్ వేదమంత్రోచ్ఛారణలతో యజ్ఞం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 50 జంటలు పాల్గొని యజ్ఞం నిర్వహించారు. ఈ సందర్భంగా వేదాలంకార్ మాట్లాడుతూ గత నెల 27 నుండి ప్రారంభమైన యజ్ఞం ఈనెల 22న పూర్తి అవుతుందని తెలిపారు. ఇంటింటా పల్లె పల్లెలో యజ్ఞ కార్యక్రమాలు నిర్వహించడం వల్ల సకాలంలో వర్షాలు కురిసి ప్రజలు సుఖశాంతులతో వర్ధిల్లుతారని ఆకాంక్షిస్తూ యజ్ఞం నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో దయానంద విద్యా సమితి కమిటీ సభ్యులు పుట్ట శ్రీనివాస్ ఆర్య, రాజేష్ ధోత్రే , మనోజ్ దోత్రే, సందీప్ చిలువేరి, పూర్వ అధ్యాపకులు తిరుమల బుచ్చయ్య, పాఠశాల సిబ్బంది సత్యకుమార్, హరినాథ్ రెడ్డి ,హరిచరణ్, చంద్రమౌళి, కళ్యాణ్, తిమ్మన్న, అరవింద్, వరలక్ష్మి, అనిత, సుజాత, విద్యార్థి, విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు మొబైల్ ఫోన్ లను విడిచి ఆటల మైదానం వైపు రావాలి

**- బావ సార క్షత్రియ రాష్ట్ర అధ్యక్షులు ఉమేష్ కుమార్ జైత్రానే**



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** పాఠశాల కళాశాలల విద్యార్థిని విద్యార్థులు మొబైల్ ఫోన్ లను విడిచి ఆటల మైదానం వైపు రావాలని భవసార క్షత్రియ రాష్ట్ర అధ్యక్షులు ఉమేష్ కుమార్ జైత్రానే అన్నారు. సరాఫ్ బజార్ వీధిలోని దత్తాత్రేయ మందిరం లో భవసార క్షత్రియ సమాజ్ ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థులకు విద్యా సదస్సుపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి సమాజంలో చదువుకునే వారు పుస్తకాలను పక్కనపెట్టి మొబైల్ ఫోన్ లకే ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నారని దీనిని పక్కనపెట్టి విద్యార్థిని విద్యార్థులు ఆట పాటలలో సైతం రాణించాలని ఆయన పిలుపునిచ్చారు. నేటి సమాజంలో చదువుకునే విద్యార్థులతో పోటీపడి చదువుకుంటే ఉన్నత శిఖరాలకు చేరుకుంటారని ఆయన సూచించారు. అంతేకాక ప్రపంచంలోనే హిందూ సంప్రదాయం చాలా గొప్పదని హిందూ సంప్రదాయానికి ప్రతి ఒక్కరు కట్టుబడి ఉండాలని ఆయన అన్నారు. చదువుతోపాటు నేటి సమాజంలో జరుగుతున్న మంచి చెడు అంశాలపై ఆయన విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు లోకండే శ్రీధర్, కిషోర్ తాండ్లే, వసంత్ కుమార్, బాసూద్కర్, నారాయణపేట బావ సార క్షత్రియ సమాజ్ అధ్యక్షులు తెల్కర్ విజయ్ కుమార్, సెక్రెటరీ రమేష్ నింకార్, శ్రీనివాస్, క్షీరసాగర్, పతంగే లక్ష్మణ్,గణతే సురేష్, గణతే అంబదాస్, ఘనతే చెన్నప్ప, గణతే భరత్ కుమార్, పతంగే ఆనంద్ కుమార్ పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీలను వేధిస్తోన్న నిధుల కొరత




**మల్దకల్ మేజర్ న్యూస్:** మండల గ్రామపంచాయతీలను వేధిస్తోన్న నిధుల కొరత తెలంగాణ :సర్పంచుల పదవీకాలం ముగిసి రెండేళ్లు కావొస్తుండటంతో గ్రామ పంచాయితీ బిల్లులు పేరుకుపోయాయి. దీంతో గ్రామ పంచాయతీలను నిధుల కొరత వేధిస్తోంది. కొత్త సర్పంచులు వచ్చాకే కేంద్ర ఆర్థిక సంఘం నుంచి పంచాయతీలకు నిధులు రిలీజ్ అవుతాయి. దీంతో కాంట్రాక్టర్లు గ్రామాలకు శానిటరీ, ఇతర సామగ్రి పంపిణీ చేసేందుకు నో చెబుతున్నారు. ఇప్పటికే రూ.కోట్లలో బిల్లులు రావాల్సి ఉందంటున్నారు. అటు బీసీ రిజర్వేషన్లతో స్థానిక ఎన్నికల ప్రక్రియ ఆలస్యమవుతోంది.

## కొత్తకోటలో ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు
## శ్రీకృష్ణ విగ్రహ ఊరేగింపు కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి వాకిటి శ్రీహరి ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి



**కొత్తకోట రూరల్ మేజర్ న్యూస్:** కొత్తకోట మున్సిపాలిటీ కేంద్రంలో శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా శ్రీకృష్ణుడి దేవాలయంలో భగవంతుని దర్శించుకుని, శోభ యాత్రలో పాల్గొన్న రాష్ట్ర పశుసంవర్ధక, యువజన క్రీడాల శాఖ మంత్రివర్యులు వాకిటి శ్రీహరి , దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి. యాదవ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కృష్ణాష్టమి వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. శ్రీకృష్ణుని విగ్రహ విరగింపు మున్సిపాలిటీ కేంద్రంలోని రోడ్డు వెంబడి ఊరేగింపు సాగాయి. తదనంతరం సాయంత్రం శ్రీకృష్ణ దేవాలయం దగ్గర ఉట్ల కార్యక్రమంలో యువకులు పాల్గొని ఉట్లు కొట్టారు. ఈ కార్యక్రమంలో కొత్తకోట యాదవ సంఘం సభ్యులు మహిళలు యువకులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## అభినందనలు తెలిపిన ఎస్ఎస్సి మిత్రులు



**కృష్ణ మేజర్ న్యూస్:** మండలంలో సీసీ గా వీధులు నిర్వహిస్తున్న బస్వరాజ్ కు ఇటీవల పంద్రాగస్టు 79 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా విధి నిర్వహణలో ప్రజలకు అందించిన సేవలకు గుర్తింపుగా పశుసంవర్ధక,డైయిరీ అభివృద్ధి, క్రీడా మత్స్యశాఖ మంత్రి వాకిటి శ్రీహరి చేతుల మీదుగా బస్వరాజ్ కు ఉత్తమ సేవా అవార్డు ను అందజేశారు. ఈ శుభ సందర్భంగా ఆదివారం 1997 పదవ తరగతి స్నేహితులు బస్వరాజ ను కలిసి శాలువాతో ఘనంగా సన్మానించి స్విట్ తినిపించి అభినందించారు. రాబోయే రోజుల్లో మరెన్నో అత్యుత్తమ అవార్డులు అందుకోవాలని వారు ఆకాంక్షించారు. పదవ తరగతి మిత్రులు నరేందర్, శ్రీనివాసులు, రాఘవేంద్ర, గోపాల్, కథల్ వాలీ, సుభాష్, నర్సిములు, తదితరులు పాల్గొన్నారు.

## మండల నూతన కమిటీ ఎన్నిక




**మద్దూర్ మేజర్ న్యూస్:** నారాయణపేట జిల్లా వాలీబాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మద్దూరు మండల కేంద్రంలో ప్రాథమిక పాఠశాల ఆవరణలో వాలీబాల్ మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు. మండల అధ్యక్షులు గా కల్లాప్ మహేష్, ప్రధాన కార్యదర్శిగా అతిక్, కోశాధికారి ఎం.రాజు ను క్రీడాకారులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అబ్జర్వర్లు అనంతసేన, సాయినాథ్, జగదీష్, బాలరాజ్ మద్దూర్ సీనియర్ వాలీబాల్ క్రీడాకారులు వీరేష్ గౌడ్, రమేశ్, మహేందర్, రవిపాల్, ఇక్బాల్, రవి మండల క్రీడాకారులు, తదితరులు పాల్గొన్నారు.

## కొన్నూరు లో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు



**మదనాపురం మేజర్ న్యూస్:** మదనాపురం మండలం కొన్నూర్ గ్రామంలో శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా శ్రీ నందగోపాల యాదవ సంఘం ఆధ్వర్యంలో ఉట్లు కొట్టే కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. చిన్నారులు శ్రీకృష్ణుడు గోపికల వేషధారణలో శ్రీకృష్ణుని విగ్రహ ఊరేగింపు ఊరు వాడలలో డోలు చప్పులతో నృత్యాలు చేసుకుంటూ ఘనంగా ఊరేగింపు సాగారు.అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. యాదవ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# రైతుల కష్టం..... జింకలపాలు....

- గుంపులు గుంపులుగా పొలాలపై చేరి పంట ధ్వంసం
- జింకల బెడద కంటిమీద కునుకు లేకుండా చేస్తున్న వైనం
- పంట చేల్లను కాపాడాలని రైతన్నల వేడుకోలు
- జింకల పార్కు కోసం 74.10 గుంటల ప్రభుత్వ భూమి కేటాయింపు
- ప్రభుత్వం జింకల సంరక్షణ కేంద్రం ఏర్పాటు కు రూ.2.7 కోట్లు మంజూరు



**కృష్ణ / మాగనూర్ మేజర్ న్యూస్ :** కృష్ణ నది తీర ప్రాంతంలో కృష్ణ జింకలు చూడముచ్చటైన అందంతో..చెంగు చెంగున గంతులేస్తూ పరిగెడుతుంటే.. ఎంతటి వారైనా వాటి విన్యాసాలకు ముగ్ధులవ్వాల్సిందే.. వాటి సోయగాలను తిలకించేందుకు పోటీ పడుతుంటారు. అలాంటి కనువిందు చేసే కృష్ణ జింకలు రైతుల పాలిట శాపంగా మారాయి.రైతులు పచ్చని పంట పొలాల పై దాడులు చేస్తూ చేన్లను నాశనం చేస్తున్నాయి. రైతులు అరుగాలం కష్టపడి పండించిన పంటలు చేతికి వచ్చే సమయంలో వాటిపై మందలు మందలుగా కృష్ణ జింకలు చేరి పంటలను పాడు చేస్తున్నాయి. వీటి వల్ల ప్రతి సంవత్సరం వందలు, వెల ఎకరాలల్లో పంట నష్టం వాటిల్లుతుందని, దీనికి తోడు. అప్పులు తేచ్చి మరి పెట్టుబడి పెట్టిన కనీసం అప్పులు కట్టడానికి కూడా పెట్టుబడి రాకపోవడంతో కొన్నెండ్ల నుంచి ఈ కృష్ణ జింకల బెడదతో రైతులు బెంబేలెత్తిపోతున్నారు.3 నుంచి 5 వేలకు పైగా కృష్ణ జింకలు మక్తల్ నియోజకవర్గంలోని కృష్ణ ,మాగనూర్ ఉమ్మడి మండలలో కృష్ణ నది పరివాహక ప్రాంతాలల్లో గత 10 నుంచి15 ఏళ్ల ముందూ కృష్ణ జింకలు అక్కడక్కడా 5 నుంచి 10 ల సంఖ్యలో కనిపించేవి.కానీ పక్కన కృష్ణ నది ప్రవహిస్తుండటంతో వాటి ఆవాసానికి , సంతతి విపరీతంగా పెరిగి ఇప్పుడు దాదాపు 3 నుంచి 5 వేలకు పైగా ఉన్నట్లు అధికారులు అంచనా వేస్తున్నారు.

**వేల ఎకరాల్లో పంట నష్టం :** ఉమ్మడి మండలంలోని కృష్ణ నది తీరంలో కుసుమూర్తి,సుకూర్ లింగంపల్లి, తంగిడిగి గుర్జాల్, హిందూపూర్, కున్సి, ఆలంపల్లి, ఖాన్ దోడ్డి, ముడుమాల్, గుడేబల్లూర్, మురహరి దొడ్డి, అచ్చంపేట్, పెగడబండ,కోల్పూర్,పూంజనూర్,అడవి సత్యారం , అడవి ఖానాపూర్, చేగుంట, కొత్తపల్లి, మాగనూర్, తాలంకేరి, వర్కుర్, గ్రామాల్లో కంది ,పత్తి, ఆముదం, మిర్చీ, కుసుమా (పొద్దుతిరుగుడు), పెసలు, జోన్నలు, వేరుశనిగ, వర్షదార పంటలు,కూరగాయల తోటలతో పాటు వరి పంటలను రైతులు సాగు చేస్తున్నారు. పండించిన పంటలపై కృష్ణ జింకలు వందల మొదలు మందలు మందలుగా వచ్చి పంటలను ధ్వంసం చేస్తున్నాయని వాటి వల్ల రైతన్నల కంటి మీద కునుకు లేకుండా చేస్తున్నాయని వాపోతున్నారు. ప్రతి సంవత్సరం వందల ఎకరాలలో పంట వెసిన మొలక దశ మొదలు పంట చేతికి వచ్చే వరకు పంటంతా కృష్ణ జింకలు పాలు అవుతుందని రైతులు విలవిల లాడుతున్నారు. ఇలా పంటకు పెట్టిన పెట్టుబడి సైతం రాక తీవ్రంగా నష్టపోతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కృష్ణ జింకల బెడదతో తమ పంటలను రక్షించాలని రైతులు పలు మార్లు రెవెన్యూ, అటవీ శాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్లిన ఫలితం లేకుండా పోయిందని విలపించారు. రేయింబవళ్ళు కాపాల కాయాల్సిందే రైతులు సాగు చేసిన పంట పొలాల వద్ద ఉదయం నుంచి రాత్రి వరకు పంట పొలాల వద్దనే 24 గంటలు కాపలా కాయాల్సిన పరిస్థితులు ఉన్నాయి. జింకలు పంట పొలల పైకి రాకుండా రకరకాల శబ్దాలు చేయడంతో పాటు రైతులు స్వయంగా మారి అరుపులు చేస్తూన్నారు. అదేవిధంగా మెగా ఫోన్ ద్వారా వివిధ రకాల శబ్దాలు,అరుపులు రికార్డు చేయించి తమ పంటలకు రేయింబవళ్ళు కాపలాగా ఉంటున్నారు. ఏమాత్రం ఆదమరిచిన కృష్ణ జింకలు మందులు, మందులుగా పంట పొలాల్లో చేరి సాగు చేసిన పంట పొలాల పై దాడులు చేస్తూ క్షణాల్లో మొక్కలను తీనేస్తూ నాశనం చేస్తున్నాయని రైతులు వాపోతున్నారు. జింకల ఆవాసానికి నది తీరం అనుకూలం ఉమ్మడి మండలంలోని తంగిడిగిలో కృష్ణ,భీమా నదులు కలిసి ప్రవహిస్తున్నాయి. ఈ తీర ప్రాంతాల్లో దట్టమైన పొదలు ఉన్నాయి. అలాగే తీరాన నది ప్రవహిస్తుండడంతో కృష్ణ జింకల ఆవాసానికి అత్యంత అనుకూలం ఉంది. దానికితోడు జింకల సంతితి విపరీతంగా పెరిగింది. సాగు చేసిన పంట పొలాల్లో చేరి అన్నదాతల ఆశలు ఆవిరి చేస్తున్నాయని మా పంటలకు దిక్కెదని రైతులు లబోదిబోమంటున్నారు. జింకలకు ఏదైనా హాని తలపెడితే సంబంధిత అధికారులు కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించడమే తప్ప వారు జింకలను అదుపు చేయడానికి ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని రైతన్నలు ఆందోళన చెందుతున్నారు.



జింకల సంరక్షణ కేంద్రం కోసం కేటాయించిన ప్రభుత్వ భూమి

**జింకల సంరక్షణకై ప్రభుత్వ భూమి కేటాయింపు :** రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం గత 3 సంవత్సరాల క్రితమే మండలంలోని ముడుమాల్ గ్రామ శివారులో సర్వే నెం 192 లో 18 ఎకరాల 29 గుంటలు,194 లో 55 ఎకరాల 21 గుంటలు దాదాపు 74 .10 గుంటల ప్రభుత్వ భూమిని జింకల సంరక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేయడానికి జిల్లా అధికారులు, నిర్ణయించి రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిక పంపించగా అందుకు ప్రభుత్వం సంరక్షణ కేంద్రానికి రూ.2.7 కోట్లు మంజూరు చేసి కేటాయించింది. కానీ అధికారులు నిర్లక్ష్య వైఖరి వల్లన ఇప్పటి వరకు ఆ స్థలంలో ఎలాంటి ఫెన్సింగ్, కానీ జింకల సౌకర్యాల పనులకు నోచుకోలేదని ఆయా గ్రామాల రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రైతుల కష్టాలను దృష్టిలో పెట్టుకుని వీలైనంత త్వరగా సంబంధిత అధికారులు చోరవతీసుకోని జింకల పార్కు ఏర్పాట్ల పనులు పూర్తి చేసి జింకల బెడదతో తమ పంట పొలాలను కాపాడాలని రైతులు వేడుకోంటున్నారు.



**జింకలను తరలించి పంటలను కాపాడండి సారు. ఎంతో కాలంగా ఈ జింకల వలన నష్టపోతున్నాం. :** అప్పులు చేసి మరి పంటలు సాగు చేస్తున్నాం. పంట వేసిన మొలక దశలోనే తినేస్తు పొలాలపై గుంపులు గుంపులుగా చేరి రైతుల పాలిట జింకలు శాపంగా మారాయి.కనీసం పంట పెట్టుబడి కూడా రాలేని పరిస్థితి ఏర్పడింది. అధికారులు స్పందించి జింకలను ఇక్కడి నుంచి తరలించి మా పంటలను కాపాడి మేలు చేయాలని వేడుకుంటున్నాం. - తమ్మప్ప , రైతు ముడుమాల్ గ్రామం.

**పార్కు పనులు త్వరలోనే మొదలుపెడతాం :** జింకలను సంరక్షించేందుకు ముడుమాల్ శివారులో సర్వే నెంలో 192 ,194 లో 74 .10 గుంటల ప్రభుత్వ భూమిని కేటాయించడం జరిగింది. ఇంకొంత భూమిని కేటాయించే పనుల్లో రెవెన్యూ అధికారులు నిమగ్నమై ఉన్నారు. అనంతరం బ్లాక్ బాగ్ రిహాబిటేషన్ సెంటర్ ను రెవెన్యూ అధికారులు మ్యూటేషన్ చేసి మాకు అప్పగించిన వెంటనే హరిత నిధి ద్వారా మంజురైనా 2.7 కోట్లు నిధులతో దాదాపు 45 రోజుల్లో టెండర్లు వేసి పనులు ప్రారంభించి సూమారు 1 సంవత్సరంలోపు పనులు పూర్తి చేసి రైతులు ఎదుర్కొంటున్న సమస్యను పరిష్కరిస్తాం. అదేవిధంగా ఏ ఏ ప్రాంతాలలో అయితే జింకలు ఎక్కువగా సంచరిస్తున్నాయో వాటిని కనుక్కొనేందుకు ఒక ప్రత్యేకమైన యాప్ ను రూపొందించే పనిలో అధికారులు ఉన్నారు. ఈ యాప్ ను త్వరలో వినియోగంలోకి తీసుకువచ్చి రైతులకు ఆ యాప్ పై పూర్తిగా అవగాహన కల్పిస్తాం. తద్వారా జింకల ఆవాసాలు ఉన్న ప్రాంతం కనిపెట్టి ఆ ప్రదేశంలో ఉన్న జింకలను సంరక్షణ పార్కుకు తరలించడం జరుగుతుంది. - **అరవింద్ రెడ్డి , డిఎఫ్ఓ నారాయణపేట**

## ఊట్కూరులో 125 గ్రాముల గంజాయి స్వాధీనం
## ఇద్దరు యువకులు అరెస్ట్ ఎస్సై రమేష్

**ఊట్కూర్ మేజర్ న్యూస్ :** మండల కేంద్రం శివారులో గంజాయి విక్రయిస్తుండగా ఇద్దరు యువకులను పోలీసులు పట్టుకున్నారు. వివరాల ప్రకారం%ో% కర్ణాటక రాష్ట్రం గుర్మిట్కల్‌కు చెందిన కోరేబాన్ సంజీవ్ 23, డెలివరీ బాయ్, పులిమామిడి గ్రామానికి చెందిన అరవింద్‌కుమార్ 22,శుక్రవారం అయ్యప్ప స్వామి ఆలయం సమీపంలోని వెంచర్ వద్ద గంజాయి విక్రయిస్తుండగా, పక్కా సమాచారం మేరకు ఊట్కూరు ఎస్సై రమేష్ తన సిబ్బందితో దాడి చేశారు. ఈ దాడిలో 125 గ్రాముల గంజాయి స్వాధీనం చేసి, నిందితులను అదుపులోకి తీసుకున్నారు. అనంతరం ఎన్‌డీపీఎస్ చట్టం కింద కేసు నమోదు చేసి కోర్టుకు హాజరుపరిచినట్లు పోలీసులు తెలిపారు. "యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి. గంజాయి విక్రయించే లేదా వినియోగించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం" అని ఎస్సై రమేష్ హెచ్చరించారు.







## అసత్య ప్రచారాలు - ఎంపీ డి కె అరుణ మానుకోవాలి

### బిజెపి ఉనికి కోసమే కమ్యూనిటీ భవనాల నిధులు కేటాయింపు



**చిన్నచింతకుంట మేజర్ న్యూస్ :** కేంద్ర ప్రభుత్వ నిధులతో గ్రామాలు అభివృద్ధి చెందాయని మీరు అంటున్నారు ఎక్కడ ఆ నిధులతో జరిగిందని చెప్పాలని దేవరకద్ర నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు ఎస్ వెంకటేష్ అన్నారు ఆదివారం మండల కేంద్రంలోని మాజీ జడ్పీ చైర్మన్ స్వర్ణ సుధాకర్ రెడ్డి నివాస గృహంలో విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవరకద్ర నియోజకవర్గం ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను చూసి కాంగ్రెస్ పార్టీ వైపు మొగ్గ చూపుతున్న వాల్మీకి ముదిరాజ్ సామాజిక వర్గాల్లో తమ ఉనికి కోల్పోయే ప్రమాదం ఉన్నదని స్థానిక బిజెపి పార్టీ నాయకులు మీకు వివరిస్తే ఉనికి కోసం వాల్మీకి కమ్యూనిటీ భవనం నిర్మాణం కోసం రూ 9 లక్షలు ముదిరాజ్ కమ్యూనిటీ భవనం నిర్మాణం కోసం 9 లక్షలు ఎంపీ నిధులు కేటాయించి గొప్పలు చెప్పుకుంటే ఎలా అన్నారు పీఎం ఆవాస్ యోజన కింద ఇల్లు కట్టిస్తున్నామని చెప్పారు ఎక్కడ కట్టించారు చూపించ గలరన్నారు కేంద్రం నుంచి వచ్చే ప్రతి రూపాయి ప్రజలకు చేరవేసే బాధ్యత నాది అంటున్నారు ఇప్పటి వరకు ఎన్ని రూపాయలు ఇచ్చారు అని అన్నారు ఈ కార్యక్రమంలో కురుమూర్తి దేవస్థానం మాజీ చైర్మన్ పెద్దలు ఎస్. సుధాకర్ రెడ్డి ,ఎస్.ప్రతాప్ రెడ్డి మాజీ కో ఆప్షన్ సభ్యులు జాకీర్ .జహంగీర్ ,గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష, కార్యదర్శులు శ్రీనివాస్ గౌడ్ ,జి.ప్రతాప్ ,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎస్ శేఖర్ గంజి బాలరాజు కె.గుండన్న , గౌస్,ప్రవీణ్, శ్రవణ,ఎస్.అశోక్,దామోదర్, హాబిబ్,శివ,బాలకృష్ణ,అజ్జు, తదితరులు పాల్గొన్నారు.

## ముస్లిం వర్గాల్లో కూడా దేశభక్తులు ఉన్నారు దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి



**చిన్న చింతకుంట , మేజర్, న్యూస్ :** సామాజిక సేవయే ధ్యేయంగా పనిచేస్తున్నమజ్లిస్ అహ్మదీయా ముస్లిం జమాత్ కు ప్రభుత్వపరంగా సహకారం అందించేందుకు తన వంతు కృషి చేస్తానని దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి తెలిపారు .ఆదివారం మండల కేంద్రంలోని అహమ్మదీయ జమాతే%-% పరిచయం %ఱ% సేవా కార్యక్రమంలో భాగంగా ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.అహమ్మదీయ ముస్లిం జమాతే ఒక అంతర్జాతీయ మత సామాజిక సంస్థ ద్వారా అనాథలకు, పేదలకు సహాయం, వృద్ధులకు, నిరుపేదలకు ఆర్థిక సహకారం.అదేవిధంగా ఆరోగ్య కార్యక్రమాలలో భాగంగా రక్తదాన , ఉచిత వైద్య శిబిరాలను, ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు ఆహారం, పండ్లు పంపిణీ లాంటి సేవా కార్యక్రమా లతోపాటు విద్యాపరంగా వెనుకబడిన తరగతుల విద్యార్థులకు పుస్తకాలు, స్కూల్ కిట్లు, పేద విద్యార్థులకు స్కాలర్ షిప్ లు అందిస్తూ కులమతాలకతీతంగా సేవలందించడం ఎంతో అభినందనీయం అన్నారు .ప్రతి ఒకరిని ప్రేమించాలి ఎవరిని ద్వేషించకూడదు అనే నినాదం ఎంతో స్ఫూర్తినిస్తుందని, ముస్లింలు కూడా దేశభక్తులు ఉన్నారని కొందరు మత విద్వేషాలు రెచ్చగొడుతున్నారన్నారు.అన్ని మతాలను గౌరవించే దేశం భారతదేశం అన్నారు.అహమ్మదీయ ముస్లిం జమాతే చేస్తున్న మానవసేవ కార్యక్రమాలు భవిష్యత్తులో మరిన్ని మంచి పనులు చేయాలని ఆయన ఆకాంక్షించారు.అంతకుముందు జమాతే జిల్లా అధ్యక్షులు అజీమ్ అహ్మద్, వజీర్ అహ్మద్ బాబు లు మాట్లాడుతూ అహమ్మదీయ ముస్లిం జమాతే ఎల్లప్పుడూ మానవత్వం, శాంతి, ప్రేమ కోసం పనిచేస్తూ ఏ మతానికి, ఏ వర్గానికి పరిమితం కాకుండా అందరికీ సేవలు చేయడం తమ ధర్మంగా భావిస్తూ ముందుకెళ్తున్నామన్నారు.జమాతే ఐదవ ఖలీఫా హజరత్ మీర్జా మసూర్ అహ్మద్ నాయకత్వంలో ఆయన మార్గదర్శకంతో ప్రపంచవ్యాప్తంగా అహమ్మదీయ ముస్లిం జమాతే మానవ సేవలో అగ్రగామిగా కొనసాగుతుందని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో జమాతే మతపెద్దలు దక్షిణ భారత ఉపాధ్యక్షులు అతుల్ బషీర్ సాబ్ ,అన్వర్ అహ్మద్, అతుల్ వదూద్, ముజఫర్ అహ్మద్, అబ్దుల్ ఖాదర్, బషారత్ ,తారీక్ మహమ్మద్, మహమ్మద్ ఉమర్, ఫరూక్ అహ్మద్ వీరితోపాటు పెద్ద సంఖ్యలో చిన్నారులు, అహమ్మదీయ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## జాబ్ క్యాలెండర్ అమలు చేయాలి. డివైఎఫ్ఐ



**పెద్దకొత్తపల్లి. మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం జాబ్ క్యాలెండర్‌ను అమలు చేసి, అన్ని శాఖల్లో ఖాళీగా ఉన్న పోస్టులకు తక్షణమే నోటిఫికేషన్లు విడుదల చేయాలని డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి ఆనగంటి వెంకటేష్ డిమాండ్ చేశారు. ఆదివారం పెద్దకొత్తపల్లి మండల కేంద్రంలో జరిగిన డివైఎఫ్ఐ జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చింది. కానీ ఇప్పటివరకు 55 వేలకే పరిమితమైంది. ఇంకా 1,45,000 ఉద్యోగాలను భర్తీ చేయాల్సిన బాధ్యత లేదా అని విమర్శించారు. నిరుద్యోగ భృతి, రాజీవ్ యువ వికాస్ పథకం ఎందుకు జాబ్ ఏం చేస్తున్నారు ప్రజలకు వివరించాలని డిమాండ్ చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నేటికీ అమలు చేయకపోవడం ప్రభుత్వం నిరుద్యోగ యువతను నిరాశలోకి నెట్టిందని ఆరోపించారు. ప్రభుత్వం స్పష్టమైన జాబ్ క్యాలెండర్ ప్రకటించి, తక్షణమే నోటిఫికేషన్లు విడుదల చేయకపోతే, నిరుద్యోగ హక్కుల కోసం డివైఎఫ్ఐ పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడుతుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు కోట రమేష్, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు శివశంకర వరప్రసాద్, నాగపూరి మధు, రాష్ట్ర కమిటీ సభ్యులు జి. మహేష్, జిల్లా సహాయ కార్యదర్శి చంద్రశేఖర్, నాయకులు ప్రశాంత్, శివ, ప్రదీప్ పాల్గొన్నారు.

## దేవరకద్రలో ఘనంగా గోకుల కృష్ణా అష్టమి వేడుకలు.



**దేవరకద్ర మేజర్ న్యూస్ :** దేవరకద్ర మండల కేంద్రంలోని ఆదివారం నాడు గోకుల్ ఆష్టిమీ వేడుకల సందర్భంగా.ప్రత్యేక శ్రీకృష్ణ వేషధారణలో చిన్నారులను. తయారు చేసి ఉట్లు కొట్టించారు. శ్రీకృష్ణుని వేషధారణ వేసిన ప్రతి ఒక్కరు తాడును కోడుతూ చిన్నికృష్ణ వెన్న తిన్నారావ అంటూ చిన్నారులు ప్రతి ఒక్కరి తల్లి తండ్రులు తమ పిల్లలను వివిధ ఆకారాల శ్రీకృష్ణ వేషధారణలో. వేషాలు వేసి ఉట్ల పండుగ వేడుకలు వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో కూడా ఘనంగా వేడుకలు జరుపుకున్నారు.

## రామలింగేశ్వర స్వామి జల్ది బిందె సేవ ఘనంగా



**ఉట్కూర్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని పులిమామిడి గ్రామంలో వీరశైవ లింగాయత్‌ల ఆధ్వర్యంలో శ్రీ రామలింగేశ్వర స్వామి జల్ది బిందె సేవను ఆదివారం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారి ఉత్సవ విగ్రహాన్ని గ్రామ వీధుల గుండా భాజంత్రీల వాయిద్యాలు, బ్యాండ్ మేళాలు, అడుగుల భజన, చెక్కభజనలతో ఊరేగించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శివనామ స్మరణతో ఆలయ ప్రాంగణం మార్మోగించారు. ఆలయ కమిటీ నిర్వాహకులు తెలిపారు:"సోమవారం ఉదయం అగ్నిగుండం, సాయంత్రం రథోత్సవం భక్తి శ్రద్ధలతో నిర్వహించనున్నాం" అని నిర్వాహకులు తెలిపారు.

## పాముకాటు తో కాడెద్దు మృతి



**దామరగిద్ద మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని మద్దెల్ బీడ్ గ్రామానికి చెందిన రైతు మాధవరెడ్డి తన కాడెద్దులను ఎప్పటిలాగే తన వ్యవసాయ పొలంలో మేతకు వదిలాడు.పాము కాటుతో ఒక్కసారిగా ఎద్దు కుప్పకూలి మృతి చెందింది అని రైతు కన్నీరు పెట్టుకున్నాడు.

## రాజ్యాంగాన్ని మార్చే కుట్రలను తిప్పి కొట్టాలి మాజీ పబ్లిక్ ప్రాసిక్యూటర్ బెక్కం జనార్ధన్




**పాలమూరు మేజర్ న్యూస్:** స్వాతంత్ర్య ఉద్యమ చరిత్రను వక్రీకరిస్తు, రాజ్యాంగాన్ని మార్చే ప్రయత్నం చేస్తున్న కేంద్ర ప్రభుత్వ కుట్రలు తిప్పి కొట్టాల్సిన అవసరం ఉందని మాజీ పబ్లిక్ ప్రాసిక్యూటర్ ప్రముఖ న్యాయవాది బెక్కం జనార్ధన్ అభిప్రాయపడ్డారు. 79వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా ఆదివారం పట్టణంలోని ప్రభుత్వ బాలుర కళాశాల వసతి గృహంలో కెవిపిఎస్, ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన "భారత రాజ్యాంగానికి ఎదురవుతున్న సవాళ్లు " అంశం పై ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఆగస్టు 15 నాడు ఢిల్లీలో ఎర్రకోట పైనుంచి భారత ప్రధాని మాట్లాడుతూ స్వాతంత్ర ఉద్యమంతో సంబంధంలేని ఆర్ఎస్ఎస్ పాల్గొన్నట్లు చెప్పటం సిగ్గుచేటు అన్నారు. భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత విద్యార్థి యువతపై ఉందన్నారు.రాజ్యాంగం వల్లే ఎస్సీ, ఎస్టీ,బీసీ మైనార్టీ విద్యార్థులకు విద్య అందుతుందని, ఉన్నతంగా ఎదిగే అవకాశం ఉంటుందన్నారు. కేంద్రం లో బిజెపి అధికారంలోకి వచ్చాక సవరణల పేరుతో రాజ్యాంగానికి తూట్లు పొడుస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.పేద లకు చదువు దూరం చేసే విధంగా విద్యను ప్రైవేటీకరిస్తుందన్నారు. రాజ్యాంగాన్ని సవరించి ఓబీసీలకు రిజర్వేషన్ ఇచ్చింది కానీ, బీసీలకు మాత్రం 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వడానికి ముందుకు రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కెవిపిఎస్,ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శులు కురుమయ్య, భరత్ మాట్లాడుతూ దేశంలో రాజ్యాంగాన్ని తొలగించి మనస్మృతి ని అమలు చేసేందుకు బిజెపి కుట్ర పన్నుతుందని ఆరోపించారు. పేదలను చదువుకు దూరం చేస్తూ అనాగరిత వైపు నడిపేలా రాజ్యాంగ సవరణలు చేయడం దుర్మార్గమన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్ఫూర్తితో రాజ్యాంగంపైనా, ఎస్సీ ఎస్టీ బీసీ, మైనార్టీ లపై జరుగుతున్న దాడులను ప్రతిఘటించేందుకు ముందుకు రావాలని కోరారు.కార్యక్రమంలో కళాశాల వార్డెన్ కృష్ణమోహన్, విద్యార్థులు అంజి, ఆనంద్,, పిల్లి రాజేష్, రవి, స్వేచ్ఛ పాల్గొన్నారు.

## మండల వాలీబాల్ కార్యవర్గం ఎన్నిక..



**కోస్గి మేజర్ న్యూస్:** కోస్గి మండల వాలీబాల్ అసోసియేషన్ కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకునట్లు అసోసియేషన్ సభ్యులు తెలిపారు.ఆదివారం కోస్గిలో జరిగిన సమావేశంలో వాలీబాల్ అసోసియేషన్ గౌరవాధ్యక్షులుగా మన్యపు రెడ్డి,అధ్యక్షులుగా వార్ల విజయకుమార్,ప్రధాన కార్యదర్శిగా నరసింహ రెడ్డి, కోశాధికారిగా జనార్దన్ రెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీగా పాపిరెడ్డి,ఉపాధ్యక్షులుగా శ్రీనివాసరెడ్డి,కార్యవర్గసభ్యులు గా హనుమంతు,డి కె నాగేశ్వర్,బెజ్జు రాములు, బాలకృష్ణ గౌడ్, శ్రీకాంత్,మనీ, అభి లను ఎన్నుకోవడం జరిగినదని గౌరవ అధ్యక్షుడు మన్యపు రెడ్డి తెలిపారు.అనంతరం నూతన అధ్యక్షులు వార్ల విజయకుమార్ మాట్లాడుతూ గతంలో నారాయణపేట జిల్లాలోనే వాలిబాల్ లో కోస్గికి ప్రత్యేక స్థానం కలిగి ఉండేదని,కోస్గి వాలీబాల్ కు పూర్వవైభవం తీసుకువచ్చేందుకు కృషి చేస్తానని అన్నారు. మండలంలోని వాలీబాల్ క్రీడాకారులు,అభిమానులు అందరూ సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా సీనియర్ వాలీబాల్ క్రీడాకారుడు సన్మానించారు.

## ప్రభావిత ప్రాంతాలను పరిశీలించిన ఎస్పీ జానకి



**పాలమూరు మేజర్ న్యూస్:** వినాయక చవితి ఉత్సవాలు నిమజ్జన ఏర్పాట్ల ను దృష్టిలో ఉంచుకొని వర్షాల వల్ల కారణంగా ప్రభావిత ప్రాంతాలు, చెరువులను ఎస్పీడీ జానకి ఆదివారం సిబ్బందితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వినాయక చవితి సందర్భంగా నిమజ్జన కార్యక్రమాలు ప్రశాంతంగా సరిపేందుకు , పోలీస్ విభాగం ప్రత్యేక భద్రత చర్యలు తీసుకుంటోందన్నారు. పోలీస్, రెవెన్యూ, మున్సిపల్ అధికారులు,సిబ్బంది సమన్వయంతో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందుకెళ్తామన్నారు. హన్వాడ బోయపల్లి టంకర చెరువులను పరిశీలించిన వారిలో మహబూబ్ నగర్ రూరల్ సీఐ గాంధీ నాయక్, హన్వాడ ఎస్ఐ వెంకటేశ్, అధికారులు పాల్గొన్నారు.

## అంత్యక్రియలకు ఆర్థిక సహాయం చించోడు అభిమన్యు రెడ్డి



**రాజాపూర్ మేజర్ న్యూస్ :** రాజాపూర్ మండల కేంద్రనికి చెందిన ఉడిత్యల సత్యమ్మ(50) అనారోగ్యంతో మరణించడం జరిగింది. విరి మృతికి సంతాపం తెలిపిన బిఆర్ఎస్ పార్టీ యువనేత శ్రీ చించోడ్ అభిమన్యు రెడ్డి అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం కుటుంబ సభ్యులకు 5000/- రూపాయలు ఆర్థిక సహాయన్ని యువసేన సభ్యుల ద్వారా అందించడం జరిగింది.కార్యక్రమంలో మాజీసర్పంచ్ బచ్చిరెడ్డి ,మాజీ ఎంపీపీ హన్మగళ్ల నర్సింహులు, మాజీ ఎఎంసి డైరెక్టర్ వనపర్తి దేవేందర్, సత్తయ్య, అచ్చయ్య గ్రామస్తులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు మరియు యువసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం



**కోడేరు మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని వడ్డేవాడకు చెందిన కొమిరె శివకృష్ణ గత కొన్ని రోజుల క్రితం మృతి చెందాడు. ఈ సందర్భంగా మృతుడు శివకృష్ణ కుటుంబానికి ఆదివారం దూ రెడ్డి సురేందర్ రెడ్డి సహాయార్థం మండలంలోని శివ స్వాముల బృందం కూడా కలిసి 11 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు.

## మర్రిపల్లిలో ఘనంగా పోచమ్మ దేవత బోనాలు



**చారకొండ :మేజర్ న్యూస్ :** మండలంలోని మర్రిపల్లి, మర్రిపల్లి తండాలో పోచమ్మ దేవత బోనాల పండుగను గ్రామస్తులు ఆదివారం భక్తిశ్రద్ధలతో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు బోనం కుండలకు పసుపు కుంకుమ తో పాటు వేపాకులతో అలంకరించి అందులో నైవేద్యం పెట్టి బోనంకుండలను నెత్తిన పెట్టుకొని డప్పు చప్పుళ్ళ నడుమ పోచమ్మ దేవత ఆలయానికి వెళ్లి అమ్మవారికి బోనాలు, నైవేద్యం సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు జర్పటి కొండల్ తో పాటు గ్రామస్తులు రవీందర్ రెడ్డి, కొండల్ రెడ్డి, విజేందర్ రెడ్డి, పాండు, రతన్, లాలు, యాదయ్య, రాజు, సత్తయ్య, మహిళలు, యువతీ యువకులు పాల్గొన్నారు.

## తీర్నాంపల్లి గ్రామంలో ఎగిరిన సిపిఐ జెండా





**పెద్దకొత్తపల్లి. మేజర్ న్యూస్:** మండలంలోని తీర్నం పల్లి గ్రామంలో ఆదివారం సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బాల నరసింహా సిపిఐ జెండాను ఆవిష్కరించారు. అనంతరం పార్టీలోకి నూతనంగా చేరిన గ్రామ డిప్యూటీ మాజీ సర్పంచ్ రామకృష్ణ, తన అనుచరులు వెంకటస్వామి తో పాటు 25 మందికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సిపిఐ పార్టీ ప్రజా సమస్యల కోసం నిరంతరం పనిచేస్తుందని తెలిపారు. తీర్నాంపల్లి ప్రజలు ప్రజా సమస్యలపై పోరాడే వారి పట్ల చూపుతున్న ప్రేమకు కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. నూతనంగా చేరిన నాయకులకు సిపిఐ పార్టీలో మంచి భవిష్యత్తు ఉంటుందని భరోసాని ఇచ్చారు. పేదవారి ఆత్మగౌరవం కోసం, కార్మికుల కష్టాన్ని దోచుకుంటున్న వారిపై పోరాటాలు నిర్వహిస్తుందని తెలిపారు. ప్రజాసమస్యాలకు పరిష్కారం కోసం నిరంతరం పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఎం డి.పాయాజ్ , బిజ్జ శ్రీనివాసులు, కే శివ, లాలమ్మ, శేఖర్, కురుమయ్య శంకర్,సీతయ్య, ఆంజనేయులు, శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు కలెక్టరేట్ ముందు అంగన్వాడి ఉద్యోగుల ధర్నా

**పాలమూరు మేజర్ న్యూస్:** తెలంగాణ అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో నేడు కలెక్టరేట్ ముందు ధర్నా చేపట్టనున్నట్టు యూనియన్ గౌరవాధ్యక్షులు, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి, యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు కవిత ,సరోజ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. పోశన్ ట్రాకర్ యాప్ లో ఫేస్ క్యాప్చర్( ఎఫ్ ఆర్ ఎస్) రద్దు చేయాలని, ఒకే ఆన్లైన్ యాప్ ఉండేలా నిర్ణయించాలని. అంగన్వాడీ రిపోర్టింగ్ డిజిటలైజేషన్ సిస్టం అమలుకు ముందు అన్ని అంగన్వాడి కేంద్రాల్లో కంప్యూటర్ ల్యాప్టాప్ ,క్యాబ్ లేదా ఫైవ్ జి నెట్వర్క్ తో కూడిన మొబైల్ ఫోన్లు ఇవ్వాలని, అంగన్వాడి కేంద్రాల్లో ఉచిత వైఫై కనెక్షన్ లేదా డేటాకు తగిన మొత్తం డబ్బులు చెల్లించాలని డిమాండ్లతో ధర్నా చేపట్టినట్టు తెలిపారు.

## పి ఆర్ ఆర్ యు తెలంగాణ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడిగా మంతటి శ్రీనివాసులు ఎంపిక.



**అచ్చంపేట మేజర్ న్యూస్. :** అచ్చంపేట మండలం పులిజాల యు.పి. ఎస్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా పనిచేస్తున్న మంతటి శ్రీనివాసులు పి ఆర్ ఆర్ యు తెలంగాణ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడిగా మంతటి శ్రీనివాసులు ఎంపికైన సందర్భంగా ఆదివారం వారి మిత్రులు ఉమ్మడి మహబూబ్నగర్ పెరిక సంఘం జిల్లా అధ్యక్షులు నల్లపు శ్రీనివాసులు మరియు మాల ఉద్యోగుల సంఘం డివిజన్ గౌరవ అధ్యక్షులు పంబ నారాయణ, మాల మహానాడు జాతీయ యువత ఉపాధ్యక్షులు, దండోరా నాయకులు సౌట గణేష్ మాదిగ, బొల్లె భరత్ ఘనంగా సన్మానించారు.

## లక్ష్మి వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న గద్వాల టౌన్ ఎస్ఐ కుటుంబ సభ్యులు



**మల్దకల్ మేజర్ న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రంలోని శ్రీ స్వయంభు లక్ష్మి వెంకటేశ్వర స్వామి దేవాలయాన్ని గద్వాల పట్టణ ఎస్సై కళ్యాణ్ కుమార్ కుటుంబ సమేతంగా స్వామివారిని దర్శించుకున్నారు.ఆలయ మర్యాదలతో అర్చకులు ఆలయంలోకి స్వాగతంగా పలికి ప్రత్యేక పూజలు చేశారు. తన పుట్టినరోజు సందర్భంగా స్వామివారిని దర్శించుకోవడం జరిగిందన్నారు. స్వామి వారి ఆశీస్సులు, ఆయురా ఆరోగ్యాలతో ఉండాలని అర్చకులు మధుసూదనాచార్యులు, రవిఆచార్యులు ఆశీర్వదించారు. ఎస్ఐకి కుటుంబ సభ్యులకు అరవిందరావు శేష వస్త్రంతో సన్మానించారు. ఈకార్యక్రమంలో చంద్రశేఖర రావు,పూజారులు అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

## పార్థివదేహానికి పూలమాల వేసి,నివాళులు అర్పించిన బాసు హనుమంతు నాయుడు



**గద్వాల ప్రతినిధి మేజర్ న్యూస్ :** గట్టు మండల పరిధిలోని మాచర్ల గ్రామానికి చెందిన పి.జి.రాఘవేంద్ర నిన్న ఉదయం సైదాపూర్ దగ్గర జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. వెంటనే విషయం తెలుసుకున్న గద్వాల నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి బాసు హనుమంతు నాయుడు వారి స్వగృహానికి వెళ్లి,ఆయన పార్థివదేహానికి పూలమాల వేసి,నివాళులు అర్పించి,కుటుంబ సభ్యులను పరామర్శించి,తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. వీరి వెంట, నీలకంఠప్ప, కండక్టర్ శివప్ప,రాజు నాయుడు, శ్రీను, మాసన్న, బాసు గోపాల్, సామేలు, సిదప్ప, లోకేష్, మరియు నాయకులు తదితరులు ఉన్నారు.

## గట్రెడ్డి పల్లిలో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు





**దామరగిద్ద మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని గట్రెడ్డి పల్లి గ్రామంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు వైభవంగా నిర్వహించారు. గ్రామంలోని యదువంశీయులు యాదవుల ఆడపడుచులు ప్రత్యేక పూజలు చేసి చిన్ని కృష్ణుని ఊయలలో వేసి జోల పాటలు పాడారు.తరువాత భక్తులందరికి తీర్థ ప్రసాదాలు అందజేశారు. శ్రీ కృష్ణ భగవానుని ఆశీస్సులు అందుకున్న అనంతరం స్థానిక ఆంజనేయ స్వామివారి ఆలయ ప్రాంగణంలో ఉన్న రావిచెట్టుకు ఉట్టిని కట్టి పాటలతో స్టెప్పులేస్తూ, చిన్న,పెద్ద తేడా లేకుండా అందరూ డ్యాన్స్ లు చేస్తూ సందడి చేశారు.ఇట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి యాదవ సోదరులు ధన్యవాదాలు తెలియజేశారు.ఇట్టి కార్యక్రమంలో యాదవ సోదరులు విలేకరి వెంకటేష్ యాదవ్,మహేష్ యాదవ్,బుగ్గప్ప యాదవ్,హన్మంతు యాదవ్,గజానంద్ యాదవ్,మల్లేష్ యాదవ్,కురువ నర్సిములు తో పాటు కె రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మైసమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించిన కాంగ్రెస్ నాయకుడు డా. పగిడాల శ్రీనివాస్





**పెద్దకొత్తపల్లి. మేజర్ న్యూస్:** మండలంలోని ప్రముఖ ఆధ్యాత్మిక ఆలయం నాయినిపల్లి మైసమ్మ తల్లి ఆదివారం కొల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకుడు డా. పగడాల శ్రీనివాస్ పార్టీ కార్యకర్తలతో కలిసి అమ్మవారికి ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు శాలువాతో డాక్టర్ పగడాల శ్రీనివాస్ ను సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భక్తులను విపత్కర పరిస్థితుల నుండి కాపాడి వివిధ రాష్ట్రాల నుండి వచ్చే భక్తులను చల్లగా చూడాలని మొక్కుకున్నానని తెలిపారు. ప్రజా సేవకుడిగా నిత్యం ప్రజల శ్రేయస్సు కోరుతానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకుడు పులదండి మైబుస్, సీనియర్ నాయకులు పొట్టినేని గోపాలకృష్ణనాయుడు, పెద్దకొత్తపల్లి మత్స్యకారుల సంఘ అధ్యక్షుడు గడ్డి కోపుల ఎల్లయ్య, ఎత్తం బురాన్, అక్కల చంద్రశేఖర్ గౌడ్, ఎద్దుల స్వాములు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు



**లింగాల, మేజర్ న్యూస్:** దుష్ట శిక్షణ, శిష్ట రక్షణ కోసం ఈ భూమిమీద అవతరించిన అవతార పురుషుడు శ్రీ కృష్ణ భగవానుడు జన్మదిన వేడుకలలో భాగంగా ఆదివారం లింగాలలోని కోదండ రామస్వామి దేవాలయ ప్రాంగణంలో ఉట్లు కొట్టె కార్యక్రమాన్ని సంబరంగా జరుపు కున్నారు. శ్రీకృష్ణ జన్మాష్టమిని పురస్కరించుకొని చిన్నారులు శ్రీకృష్ణుడు, గోపికల వేషాధారణలో నృత్యాలు చేస్తూ అందరిని ఆకట్టుకు న్నారు. కృష్ణుడు,గోపికల వేషధారణ లో బాలబాలికలు పురవీధుల వెంబడి తిరుగుతూ కోదండ రామస్వామి ఆలయ ప్రాంగణానికి చేరుకుని గోపాలకృష్ణుని జై కృష్ణ నినాదాలు చేస్తూ ముద్దు లొలికె శ్రీకృష్ణుడికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తూ తమ భక్తిని చాటుకు న్నారు. ఈ సందర్భంగా శ్రీ కోదండ రామ స్వామి దేవాలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు పూజారి భాస్కర్ మాట్లాడుతూ శ్రీకృష్ణుడి జీవితంలో బోధనల లో శ్రేయస్సు, ధర్మం అనే సందేశం ఉందని తన సందేశంలో పేర్కొన్నారు. ధర్మమార్గం ద్వారా పరమ సత్యాన్ని పొందేలా ప్రజలకు జ్ఞానోదయం కలిగించాడని ఆయన తెలిపారు. మన ఆలోచనలు, మాటలు, చర్యలలో ధర్మం యొక్క మార్గాన్ని అనుసరించడానికి శ్రీకృష్ణ జన్మాష్టమి అందరిని ప్రేరేపించాలని, క్రియలలో పుణ్య మార్గాన్ని అనుసరించేలా ప్రేరేపించాలని ప్రార్థిస్తున్నానని ఆయన అన్నారు. అనంతరం వర్షం కురుస్తున్నప్పటికి భక్తులు తిలకిస్తుండగా సాంప్రదాయ ప్రకారంగా యాదవుల ఆధ్వర్యంలోతమకుల దైవమైన శ్రీకృష్ణ భగవానుడి వేషధారణ లో ఉన్న యువకులు, చిన్నారు లు ఉట్లు కొట్టే కార్యక్రమం నిర్వహించారు.

## రాజాపూర్ తహసీల్దార్ కార్యాలయాని సందర్శించిన జాయింట్ కలెక్టర్



**రాజాపూర్ మేజర్ న్యూస్ :** భారీ వర్షాల కారణంగా నేడు ఆదివారం జాయింట్ కలెక్టర్ నరసింహారెడ్డి రాజాపూర్ తహసిల్దార్ కార్యాలయన్ని సందర్శించినారు. ప్రజలు వర్షాల పట్ల తగు జాగ్రత్తలు తీసుకోవాలని, అవసరమైతే తప్ప బయటికి వెళ్ళొద్దని ఈ సందర్భంగా ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మండలంలో కురుస్తున్న వర్షాల పట్ల అధికారులు సైతం అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు సమస్యలు ఎదురైతే త్వరితగతిన స్పందించాలని ఈ సందర్భంగా అక్కడే ఉన్న ఆర్ఐ యాదయ్యకు జాయింట్ కలెక్టర్ సూచించారు.

## తీజ్ ఉత్సవాలలో పాల్గొన్న ఎమ్మెల్యే.



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి మున్సిపాలిటీ పరిధిలోని భగత్ సింగ్ తాండాలో జాగో బంజారా బోరవ్ తీజ్ ఉత్సవాలు ఆదివారం గిరిజనులు భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, టిపిసిసి అధికార ప్రతినిధి, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ మెంబర్ ఠాకూర్ బాలాజీ సింగ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా గిరిజలకు ఆరాధ్య దైవమైన ముత్యాలమ్మ కు గిరిజనులతో కలిసి ఎమ్మెల్యే, టిపిసిసి అధికార ప్రతినిధి మొలకల బుట్టను సమర్పించారు, అంతకుముందు సంత సేవాలాల్ మహారాజు చిత్రపటానికి పూలమాలు వేసే కొబ్బరికాయ కొట్టారు, అనంతరం వారు మాట్లాడుతూ గిరిజనులు అత్యంత పవిత్రంగా జరుపుకునే మొలకల పండగకు ఆహ్వానించడం సంతోషకరమన్నారు, గిరిజన అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేసిందన్నారు, కాంగ్రెస్ తోనే సంక్షేమం, అభివృద్ధి సాధ్యమన్నారు, ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్, మార్కెట్ డైరెక్టర్ రమ కాంత్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు గోరటి శ్రీనివాసులు, బాలు నాయక్, యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి కుడుముల చంద్రకాంత్ రెడ్డి, నాయకులు హనుమ నాయక్, శంకర్ నాయక్, దాస్య నాయక్, దున్న సురేష్, గిరిజన నాయకులు, తదితరులు ఉన్నారు.

### గాంధీ విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులపై చర్యలు తీసుకోవాలి.



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి పట్టణంలోని పాత మున్సిపల్ కార్యాలయంలో జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులపై చర్యలు తీసుకోవాలని ఆదివారం ఆర్యవైశ్య మహాసభ కల్వకుర్తి ఆధ్వర్యంలో సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగార్జునకు వినతి పత్రం అందజేశారు. మహాత్ముని విగ్రహాన్ని ధ్వంసం చేయడంపై వారు తీవ్రంగా ఖండించారు, సీసీ కెమెరాల ఆధారంగా విగ్రహాన్ని ధ్వంసం చేసిన వారిని గుర్తించి చర్యలు తీసుకుంటామని సీఐ నాగార్జున తెలిపారు, విగ్రహాన్ని ధ్వంసం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని మాజీ చైర్మన్లు సత్యం, శ్రీశైలం కోరారు, మాజీ సర్పంచి బృంగి ఆనంద్ కుమార్, ప్రముఖ వ్యాపారవేత జూలూరి రమేష్ బాబు, ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షుడు బచ్చు రామకృష్ణ, మండల శాఖ అధ్యక్షుడు గంధం ప్రసాద్, పట్టణ అధ్యక్షుడు వాసా శేఖర్, జిల్లా మండల నాయకులు తదితరులు ఉన్నారు.



## నేడు బీఆర్ఎస్ ముఖ్యకార్యర్తల సమావేశం

**చారకొండ: మేజర్ న్యూస్ :** మండల బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం మండల కేంద్రంలో కేఆర్ కె ఫంక్షన్ హాల్ లొ సోమవారం నిర్వహిస్తున్నట్లు బీఆర్ఎస్ నేతలు యాతం శ్రీనివాస్, కమలాకర్ రావు, రమేశ్, సలీం, గుండె యాదగిరి గౌడ్, చండీశ్వర్ గౌడ్, తన్నీరు రామకృష్ణ, శ్రీశైలం ఆదివారం పేర్కొన్నారు. సమావేశానికి ముఖ్య అతిథులుగా నాగర్ కర్నూల్, కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యేలు మర్రి జనార్ధన్ రెడ్డి, జైపాల్ యాదవ్ లు హాజరవుతున్నట్లు చెప్పారు. మండలంలోని అన్ని గ్రామాల నుండి బీఆర్ఎస్ మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, బీఆర్ఎస్ కుటుంబ సభ్యులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున తరలిరావాలని వారు కోరారు.

## వేణుగోపాల స్వామిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే చిట్టెం

**మక్తల్ మేజర్ న్యూస్ :** పట్టణ కేంద్రంలోని యాదవ నగర్ లో వెలిసిన శ్రీ వేణుగోపాల స్వామిని ఆదివారం ఉదయం మాజీ శాసనసభ్యులు చిట్టెం రామ్మోహన్ రెడ్డి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారుఈ సందర్భంగా వారికి ఆలయ అర్చకుడు వెంకన్న శాలువాతో సత్కరించి తీర్థ ప్రసాదాలను అందజేశారు అనంతరం నిర్వాహకులు డాక్టర్ శ్రీరాములు కావలి శ్రీహరిలు మాజీ ఎమ్మెల్యే ను శాలువా పూలమాలతో ప్రత్యేకంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పి నరసింహ గౌడ్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు చిన్న హనుమంతు మొగిలి అప జుట్ల శంకర్ అశోక్ కుమార్ గౌడ్ అమ్రేష్ నరసింహారెడ్డి శివారెడ్డి గుంటి రఘు వినోద్ కుమార్ కెసిఆర్ అంజప్ప రంగప్ప తదితరులు పాల్గొన్నారు.



## భారీ వర్షాలు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### - ఉప్పునుంతల తాహసిల్దార్ ప్రమీల సూచన

**ఉప్పునుంతల మేజర్ న్యూస్:** జిల్లా వ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో ఉప్పునుంతల మండల తాహసిల్దార్ ఎమ్మార్వో ప్రమీల ప్రజలకు కీలక సూచనలు జారీ చేశారు. ప్రజలు ఎలాంటి ప్రమాదాలకు గురికాకుండా అప్రమత్తంగా ఉండాలని, ముఖ్యంగా లోతట్టు ప్రాంతాల్లో నివసించే వారు సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్లాలని ఆమె సూచించారు.మండల, గ్రామ స్థాయి అధికారులు లోతట్టు ప్రాంతాలను నిరంతరం పరిశీలించి, ప్రజలను అప్రమత్తం చేయాలని, తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆమె ఆదేశించారు. జిల్లా కార్యాలయం నుండి వచ్చే వర్ష సూచనలను వాట్సాప్ గ్రూపులు, దండోరా ద్వారా వెంటనే ప్రజలకు తెలియజేయాలని, అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాలని పేర్కొన్నారు.రైతులు, వృద్ధులు, చిన్నపిల్లలు, పశువులు వర్ష ప్రభావానికి గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, మట్టి మిద్దెలలో నివసించే వారు సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని ఆమె సూచించారు. రెవెన్యూ కార్యాలయ సిబ్బంది అప్రమత్తంగా ఉన్నారని, ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా ప్రజలు తాహసిల్దార్ కార్యాలయాన్ని సంప్రదించవచ్చని తెలిపారు. సంప్రదింపు నంబర్లు: తాహసిల్దార్ ఎమ్మార్వో ప్రమీల: 90001 01491, డిప్యూటీ తాహసిల్దార్ పరశు నాయక్: 94403 45105.



## 42 శాతం బీసీ రిజర్వేషన్ల కోసం ఉద్యమించాల్సిన అవసరం ఉంది.

### - టిపిసిసి ఉపాధ్యక్షులు ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ

**అచ్చంపేట మేజర్ న్యూస్ :** బీసీలకు 42% రిజర్వేషన్ల కోసం ఉద్యమించాల్సిన అవసరం ఉందని టీపీసీసీ ఉపాధ్యక్షులు ఎమ్మెల్యే డాక్టర్ రామకృష్ణ అన్నారు ఆదివారం అచ్చంపేట పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన బీసీ ముఖ్య నాయకులు, బిసి కుల సంఘాల నాయకులతో ఏర్పాటుచేసిన సమావేశానికి ముఖ్య అతిథిగా టిపిసిసి ఉపాధ్యక్షులు ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ హాజరయ్యారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కులగణన జరిపిన తర్వాత 42 శాతం బీసీ రిజర్వేషన్ల కోసం ఉద్యమించాల్సిన అవసరం ఉందని,బీసీల అభ్యున్నతి కోసం కాంగ్రెస్ సర్కార్, ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా దృష్టి సారించి కృషి చేస్తున్నారని అన్నారు. అచ్చంపేట నియోజకవర్గంలో బీసీ సంఘాలు నాయకులు అందరూ ఒక తాటిపై కొచ్చి ఈనెల 20వ తేదీన అచ్చంపేట పట్టణంలో నిర్వహించే భారీ ర్యాలీలో అధిక సంఖ్యలో పాల్గొని బీసీలకు 42 శాతం సాధించేవరకు కేంద్ర ప్రభుత్వం పైన ఒత్తిడి చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న పోరాటానికి మద్దతుగా నిలవాలని పిలుపునిచ్చారు.కొన్ని నెలల క్రితం కుల గణన జరిపిన తరువాత బీసీ లకు 42 శాతం రిజర్వేషన్లు విద్యా ,ఉద్యోగ, స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు సాధించుకోవడానికి తెలంగాణ ఉద్యమం మాదిరి అన్ని వర్గాలు భాగస్వామ్యం అయి పోరాటం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ రాజేందర్ , బీసీ సంఘాల నాయకులు కాశన్న యాదవ్, వై శ్రీనివాసులు, చరణ్ గౌడ్, శారదమ్మ, నిరంజన్, సత్యమ్మ,హరి నారాయణ గౌడ్, క్యామ మల్లయ్య, మరియు బీసీ సంఘాల ముఖ్య నాయకులు పాల్గొన్నారు. 7, 8





## డబుల్ బెడ్ రూమ్ కాలనీలో సిసి రోడ్లు వేయాలని నిరసన.



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** డబల్ బెడ్ రూమ్ కాలనీలో సిసి రోడ్లు వేయాలని కాలనీవాసులు ఆదివారం వరి నాట్లతో నిరసన వ్యక్తం చేశారు. కురుస్తున్న భారీ వర్షాలకు డబల్ బెడ్ రూమ్ వద్ద చెరువుల కనిపిస్తుందని పాములు తేళ్ల ఇళ్లల్లోకి వస్తున్నాయన్నారు, పట్టాలు ఇచ్చి ఆరు నెలలు గడుస్తున్నా ఇంకా విద్యుత్ మీటర్లు ఇవ్వడం లేదన్నారు, 240 కుటుంబాలు నివసిస్తున్నాయని, కాలనీ ప్రజల ఇబ్బందులు దృష్టిలో పెట్టుకొని సిసి రోడ్లు వేయాలని కోరారు, ఈ కార్యక్రమంలో డబల్ బెడ్ రూమ్ డెవలప్మెంట్ అసోసియేషన్ కల్వకుర్తి కమిటీ అధ్యక్షులు ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి నరసింహ, ఉపాధ్యక్షురాలు కృష్ణవేణి, సహాయ కార్యదర్శి పద్మ, కోశాధికారి శ్రీనివాసులు, సాయిబాబు, బాలకృష్ణ, సుభాన్, అరుణ్ ,గడ్డంకృష్ణ ,కిరణ్ ,వెంకటేష్, చంద్రమౌళి, జావిద్, అజీజ్, యునుస్ తదితరులు ఉన్నారు.


## విలేకరులు కావలెను

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్య లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు

**మహబూబ్‌నగర్ జిల్లా :** హన్వాడ, భూత్పూర్, కౌకుంట్ల, మిడ్జిల్, జడ్చర్ల

**వనపర్తి జిల్లా :** వనపర్తి, రూరల్, కొత్తకోట, అమరచింత, పాన్‌గల్, ఖిల్లఘణపురం,

**నాగర్‌కర్నూల్ జిల్లా :** బల్మూర్, మన్ననూర్, కొల్లాపూర్, పెంట్లవెల్లి, తాడూరు, తిమ్మాజిపేట, అమ్రాబాద్

ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.

సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు

8008622757